FOR ADS.......
ఆకాంక్ష
CONTACT:
8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
TGTEL/25/A1964 తొలి ఆకాంక్ష akankshanews.com తెలుగు సంచలన దిన పత్రిక

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :135 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ సోమవారం- 05 - జనవరి - 2026

## అమరావతి ల్యాండ్ పూలింగ్ రైతులకు మంత్రి నారాయణ భరోసా



రాజధాని పరిధిలోని గ్రామాల్లో రూ.900 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్న మంత్రి నారాయణ

ల్యాండ్ పూలింగ్ రైతులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వెల్లడి

ఐనవోలు గ్రామంలో గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకున్న మంత్రి నారాయణ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమీప గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. మిగతా..2లో

## లొంగిపోతున్న మావోయిస్టులు - కుటుంబాల్లో వెల్లివిరుస్తున్న ఆనందాలు



రాజిరెడ్డి లొంగుబాటుతో ఆనందంలో కుటుంబం

ఫలించిన చిన్న కుమారుడి కోసం తల్లి ఎదురుచూపులు

నిత్యావసరాలు వంటి సరైన సౌకర్యాలు లేకపోవడంతో లొంగిపోతున్న మావోయిస్టులు

ఢిల్లి : తండ్రి చనిపోయినా పోలీసుల నిఘా వలన ఆఖరి చూపునకు కూడా నోచుకోలేకపోయాడు. కనీసం తను పోయేముందైనా చిన్న కుమారుడిని ఃఒక్కసారైనా చూస్తానాః అని బాధ పడిన ఆ తల్లి హృదయం ఇప్పటికి కుదుటపడింది. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి డీజీపీ ఎదుట లొంగిపోయిన సమాచారం తెలియడంతో కిష్టంపేటలోని మిగతా..2లో

## మాజీ మంత్రి హరీశ్ రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు




- ఒక్క మాటకే అసెంబ్లీని బహిష్కరించడం సరికాదని వ్యాఖ్య
- హరీశ్ పార్టీలో సొంతంగా గ్రూపు తయారు చేస్తున్నారని ఆరోపణ
- కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని విమర్శ
- కర్ణాటక ప్రాజెక్టులపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్

## మళ్లీ తెలంగాణ సెంటిమెంట్
# రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు

- తెలంగాణలో నీటి వాటాపై అధికార కాంగ్రెస్ , ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.
- ఈ రెండు పార్టీల ముఖ్య నేతల మధ్య విమర్శ, ప్రతి విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.
- అలాంటి వేళ.. బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతల వ్యవహారశైలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ఎండగట్టారు.


మిగతాది 2లో

హైదరాబాద్, జనవరి 04: ఆంధ్రప్రదేశ్ నీళ్ల దోపిడి చేస్తుందంటూ మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తూర్పు జగ్గారెడ్డి మాట్లాడుతూ నీళ్ల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన తర్వాతే తెలంగాణకు నీళ్లు వచ్చినట్లు మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారంటూ వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం వల్లే తెలంగాణ ప్రజలు నీళ్లు తాగుతున్నారని ప్రచారం చేశారని బీఆర్ఎస్ అగ్రనేతలపై ఆగ్రహం

## బచావో సంగ్రామ్‌కు
## 9 మందితో సమన్వయ కమిటీ..

- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం చేపట్టిన బచావో సంగ్రామ్ల కార్యక్రమం అమలును పర్యవేక్షించడం,
- మార్గనిర్దేశం చేయడం కోసం కాంగ్రెస్ అధిష్ఠానం సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది.




హైదరాబాద్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం చేపట్టిన బచావో సంగ్రామ్ణ కార్యక్రమం అమలును పర్యవేక్షించడం, మార్గనిర్దేశం చేయడం కోసం కాంగ్రెస్ అధిష్టానం 9 మందితో కూడిన సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తక్షణమే అమల్లోకి వస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీకి అజయ్ మాకెన్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. మిగతా..2లో

# గుంటనక్క తోక కుక్కను ఊపినట్టే....

- జూరాలా-శ్రీశైలం ప్రాజెక్టుపై హరీష్ రావు ధనదాహమే కారణం...
- బీఆర్ఎస్ లో హరీష్ రావు ప్రత్యేక గుంపు తయారు చేస్తున్నాడు..
- గత ప్రభుత్వాల నిందలతో తప్పులు కప్పిపుచ్చుకుంటున్నారు...
- హరీష్ రావుపై కవిత ఫైర్ కామెంట్స్...



సూర్యాపేట, జనవరి 4(ఆకాంక్ష) : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసిన వాక్యాలు రాజకీయాల్లో మరో దుమారాన్ని కలిగిస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు టార్గెట్ గా కవిత చేసిన వాక్యాలు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. హరీష్ రావును గుంటనక్క తోక కుక్కను ఊపినట్టే' అనడం రాజకీయాల్లో ప్రకంపనలకు దారితీస్తుంది. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా..2లో

## కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద
## కాంగ్రెస్ నేతల వినూత్న నిరసన...



ఎర్రవల్లి, జనవరి 04(ఆకాంక్ష) : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద కాంగ్రెస్ నేతలు వినూత్న రీతిలో నిరసనకు దిగారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఫామ్‌హౌస్ ఎదుట ధర్నా నిర్వహించారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలక అంశాలపై కేసీఆర్ మౌనం వీడాలని, ప్రజా సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విధానాలపై అసెంబ్లీ వేదికగా గట్టిగా పోరాడాల్సిన బాధ్యత ప్రతిపక్షానిదేనని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా ఫామ్‌హౌస్ రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు విమర్శించారు. ప్రజల కష్టాలు, రైతుల సమస్యలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలపై చర్చించాల్సిన సమయంలో మాజీ ముఖ్యమంత్రి స్పందన లేకపోవడం బాధాకరమని అన్నారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ, "ప్రజల నుంచి మాండేట్ పొందిన నాయకులు ప్రజల మధ్యే ఉండాలి. ఫామ్‌హౌస్‌లో కూర్చుని రాజకీయాలు చేయడం సరైంది కాదు. అసెంబ్లీకి వచ్చి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంతో రాజకీయంగా తలపడాలి" అని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై బహిరంగ చర్చకు రావాలని కేసీఆర్‌కు సవాల్ విసిరారు.నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఫామ్‌హౌస్ ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కొంత సేపు ఉద్రిక్తత సృష్టించారు. పరిస్థితిని గమనించిన పోలీసులు భారీగా మోహరించి, భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ ఘటనతో ఎర్రవల్లి ప్రాంతంలో రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది.

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం...
## మంత్రి నారా లోకేశ్ స్పందన




- భోగాపురం ఎయిర్‌పోర్టులో విజయవంతంగా తొలి విమానం ల్యాండింగ్
- ఢిల్లీ నుంచి వచ్చిన విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అధికారులు
- రన్‌వే, సిగ్నలింగ్ వ్యవస్థలను పరీక్షించేందుకు ట్రయల్ రన్ నిర్వహణ
- 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్న మంత్రి లోకేశ్
- వచ్చే 4-5 నెలల్లో సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు

## నల్లమల సాగర్‌పై
# సుప్రీంకోర్టులో 5న విచారణ..




హైదరాబాద్: పోలవరం - నల్లమలసాగర్ లింక్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ముంబయిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్థమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. అవసరమైన అన్ని ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులను అప్రమత్తం చేశారు. అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. తక్షణమే ఈ పనులు ఆపేలా ఆదేశించాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కాదని, తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రీ ఫీజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని అభ్యంతరం తెలిపింది. ఈ అంశాల్లో కేంద్ర జలసంఘం, కేంద్ర జలశక్తిశాఖ, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది. కేంద్ర జలసంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందని, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో ప్రస్తావించింది.

## మత్తుపదార్థాలపై దండయాత్ర
# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

పోలీస్‌స్టేషన్ వద్ద కేంద్ర, రాష్ట్ర మంత్రులు డ్రగ్స్ వద్దు బ్రో పైలాన్ ఆవిష్కరణ

వైఎస్సార్?సీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, మాదకద్రవ్యాలకు రాజధానిగా మార్చిందని ఆరోపించిన కేంద్ర మంత్రి



అమరావతి : డ్రగ్స్ వద్దు బ్రోః అంటూ 25 మంది పోలీసులు నాలుగు జిల్లాలు, 75 మండలాలు, 508 గ్రామాల్లో 51 రోజులపాటు 1,300 కి.మీ దూరం సాగించిన ఃఅభ్యుదయం సైకిల్ యాత్రః శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో శనివారం పూర్తయింది. ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, ఈగల్ టీం ఐజీ రవికృష్ణ, శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్పీలు, వేల మంది విద్యార్థులు, పోలీసులు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొని ఃడ్రగ్స్ వద్దు బ్రోః అని నినదించారు. ఃడ్రగ్స్ వద్దు బ్రోః మొదట ఇచ్ఛాపురంలో పోలీస్‌స్టేషన్ వద్ద కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఃడ్రగ్స్ వద్దు బ్రోః పైలాన్ ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి సాంస్కృతిక ప్రదర్శనలతో రాజావారి మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రితో పాటు ప్రముఖులు సైకిల్ తొక్కగా, హోంమంత్రి ద్విచక్ర వాహనం నడుపుతూ వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల, నరసన్నపేట, పలాస ఎమ్మెల్యేలు ఎన్.ఈశ్వరరావు, మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## గుంటనక్క తోక కుక్కను ఊపినట్టే...

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నీటి వాటాపై ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంగా ఆదివారం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి తీవ్ర ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఘాటైన వ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత విభేదాలను బహిరంగంగా బయటపెట్టినట్లయ్యాయి. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావును లక్ష్యంగా చేసుకుని కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారుతున్నాయి. వ్యక్తిగతంగా హరీష్ రావుపై ఒక్క మాట అంటేనే సభను బైకాట్ చేస్తారా..? అని ప్రశ్నించిన కవిత, ఆ అంశంపై వాకౌట్ చేస్తే ఆ తర్వాత మళ్లీ సభకు రావొచ్చు కదా? అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అసెంబ్లీలో బిల్లులపై చర్చ జరుగుతున్న సమయంలో ప్రతిపక్షం ఉండకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. సభ నుంచి వాకౌట్ చేయాలన్న నిర్ణయం పూర్తిగా హరీష్ రావుదేనా? లేక పార్టీ నిర్ణయమా? అని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్‌లో నిర్ణయాలు ఎవరి చేతుల్లో ఉన్నాయనే అంశాన్ని కవిత తెరపైకి తీసుకొచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు తనకంటూ ప్రత్యేక గుంపును తయారు చేస్తున్నారని ఆరోపించిన కవిత, ఇది పార్టీకి దీర్ఘకాలంలో నష్టాన్ని తెస్తుందన్నారు. అసెంబ్లీ బయట సభలు పెట్టడం కంటే చట్టసభల్లో మాట్లాడటమే ప్రజలకు మేలు చేస్తుందని, ఆ అవకాశాన్ని వదులుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ వ్యూహాలపై ప్రశ్నార్థకంగా మారాయి. హరీష్ రావు వ్యవహారాన్ని 'గుంటనక్క తోక కుక్కను ఊపినట్టుగా' ఉందంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా మరింత దుమారం రేపుతున్నాయి. కృష్ణా నీటి పంపకాల విషయంలో తెలంగాణ హక్కులు తగ్గించే విధంగా హరీష్ రావు ఎందుకు సంతకం చేశారో వివరించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. ఇది కేవలం విమర్శ మాత్రమే కాకుండా, రాబోయే రోజుల్లో ఈ అంశాన్ని రాజకీయ అస్త్రంగా మార్చే సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు. జూరాలా నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చడంలో ధనదాహమే కారణమని కవిత చేసిన ఆరోపణలు, సాగునీటి ప్రాజెక్టులపై గత ప్రభుత్వ నిర్ణయాలపై మళ్లీ చర్చకు దారి తీస్తున్నాయి. హరీష్ రావు నిర్ణయాల వల్లే తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్‌లోని మరో వర్గానికి అసహనం కలిగిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో అసెంబ్లీలో ప్రభుత్వ వైఖరిపైనా కవిత తీవ్రంగా మండిపడ్డారు. అసెంబ్లీలో కేసీఆర్ తప్పులు చేశాడన్న అంశానికే పరిమితం అవుతూ, కృష్ణా నది నీటి వాటాపై సమగ్ర చర్చ జరపడం లేదని విమర్శించారు. ఆల్మట్టి ఎత్తు పెంచడంపై ఉత్తరం రాసి వదిలేయడమే తప్ప, చిత్తశుద్ధితో పోరాటం చేయడం లేదన్నారు. కృష్ణా నీటిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎందుకు సమగ్ర చర్చ జరపడం లేదని ప్రశ్నించిన కవిత, తుంగభద్ర, కృష్ణా నీటిపై కర్ణాటకతో వివాదాలు ఉన్నా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పుడు సమస్య ఎందుకు పరిష్కారం కావడం లేదని నిలదీశారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డిపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ తమ తప్పులను కప్పిపుచ్చుకుంటున్నారని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక అప్పర్ భద్రకు ఇచ్చిన జాతీయ హోదాను తొలగించాలని ఆల్మట్టి ఎత్తు తగ్గింపుపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కవిత వ్యాఖ్యలతో బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలు మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. హరీష్ రావు పాత్రపై పార్టీ శ్రేణుల్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వంపై నీటి వివాదాల అంశంలో రాజకీయ ఒత్తిడి పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సూర్యాపేట నుంచి మొదలైన ఈ వ్యాఖ్యల దుమారం, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను మరింత వేడెక్కించే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## మత్తుపదార్థాలపై దండయాత్ర

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

అభ్యుదయం సైకిల్ యాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్: ఉక్కు సంకల్పంతో పోలీసులు గంజాయి, ఇతర మత్తుపదార్థాలపై సాగిస్తున్న దండయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఆయన సంకల్పానికి దీటుగా గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్?ను మార్చేందుకు పోలీసులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, మాదకద్రవ్యాలకు రాజధానిగా మార్చిందన్నారు. దీనికి అప్పట్లో ఎంపీగా ఉన్న తను సిగ్గుపడేవాడినని తెలిపారు. మాదకద్రవ్యాల నుంచి బయటపడకపోతే ఏపీ కూడా పంజాబ్‌లా మారే ప్రమాదం ఉందని అందుకే ఈ మాదక ద్రవ్యాల సమస్యను గుర్తించి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నామని కేంద్ర మంత్రి వివరించారు. ముగింపు కార్యక్రమంలో లక్ష 14 వేల మంది విద్యార్థులు 36 వేల మంది ప్రజలు భాగస్వాములయ్యారు. ఃమత్తు వీడండి - ప్రాణాలు కాపాడుకోండిః అంటూ ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలతో, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కూటమి ప్రభుత్వం డ్రగ్స్?పై ఉక్కు పాదం మ్మోపుతోందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్? మంచిగా ఉందని యువత అన్నారు. రాబోయే తరాల కోసమే పోలీసుల యాత్ర: గంజాయి, మాదకద్రవ్యాల మత్తులో పిల్లలు తల్లిదండ్రుల పట్ల క్రూరంగా ప్రవర్తిస్తుండటంతో రక్షణ కల్పించాలని వారు పోలీసులను ఆశ్రయిస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పోలీసులు సామాజిక బాధ్యతతో పనిచేస్తున్నారని తెలిపారు. రాబోయే తరాల కోసం పోలీసులు సాగించిన సైకిల్‌యాత్ర విద్యార్థులు, యువతలో చైతన్యం నింపిందని తెలిపారు. ఇప్పటివరకు మాదకద్రవ్యాల కేసుల్లో 95 మందికి శిక్షలు పడ్డాయని, 53 వేల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని హోంమంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పులి వేషగాళ్ల ఆటలు, కోలాటం, కోయనృత్యాలు, యముడు, హనుమంతుడి వేషధారణలు, వేదిక వద్ద విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి. 30 మండలాలను కలుపుతూ సాగిన ఈ అభ్యుదయం సైకిల్? యాత్రకి విశేష స్పందన లభించింది. ఈ యాత్రలో పోలీసులతో పాటు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు. డిసెంబరు 31న యాత్ర ముగించాల్సి ఉన్నా ప్రజల అభ్యర్థన మేరకు మరికొన్ని రోజులు పొడిగించారు. డ్రగ్స్?కు వ్యతిరేకంగా గతేడాది నవంబర్ 21న అనకాపల్లి జిల్లా పాయకరావు పేటలో అభ్యుదయం సైకిల్ యాత్ర ప్రారంభమైంది.

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం...

## మంత్రి నారా లోకేశ్ స్పందన

అమరావతి : ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తొలిసారి విమానం ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఏ320 కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులు ప్రయాణించారు. విమానాశ్రయం ప్రారంభానికి ముందు రన్‌వే, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించేందుకు ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో, ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలనేది నారా లోకేశ్ ఆలోచన అని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టంపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, ప్రధాని మోదీ దార్శనికతతో 2014-19 ఎన్డీఏ హయాంలో ప్రారంభించిన ఈ విమానాశ్రయం, 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్రను కొత్త శిఖరాలకు చేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు. సుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ పీపీపీ పద్ధతిలో ఈ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దారు. రానున్న 4-5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## బచావో సంగ్రామ్‌కు 9 మందితో సమన్వయ కమిటీ..

కమిటీ సభ్యులుగా జైరాం రమేశ్, సందీప్ దీక్షత్, డా. ఉదిత్ రాజ్, ప్రియాంక్ ఖర్గే, దీపికా పాండే సింగ్, డా. సునిల్ పాన్‌వార్, మణీష్ శర్మ ఉన్నారు.

### క్లైమాక్స్‌కు చేరిన ఫోన్ ట్యాపింగ్ కేసు

### కమిటీలో సీతక్కకు చోటు

అదేవిధంగా కమిటీలో అధిష్టానం తెలంగాణ మంత్రి డి. అనసూయ సీతక్కకు చోటు కల్పించారు. అలాగే, కాంగ్రెస్‌కు చెందిన అన్ని ఫ్రెంట్ ఆర్గనైజేషన్ల అధ్యక్షులు, ఏఐసీసీ ాదీజ, ాజ, మైనారిటీ, ఆదివాసీ కాంగ్రెస్ విభాగాలు, కిసాన్ కాంగ్రెస్ చైర్‌పర్సన్లు కూడా ఈ సమన్వయ కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు.. అమలులో ఎదురవుతున్న సమస్యలు, హక్కుల పరిరక్షణకు దిశానిర్దేశం చేయడం, కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కమిటీ ముఖ్య లక్ష్యమని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## మళ్లీ తెలంగాణ సెంటిమెంట్

## రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు

వ్యక్తం చేశారు. మీ పాలనలో అసలు ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. కృష్ణా జలాలపై సీఎం రేవంత్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. మాజీ ప్రధాని నెహ్రూ హయాంలో నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు నిర్మాణం జరిగిందని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఇక సింగూరు, మంజీరా డ్యామ్‌లు సైతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించారని వివరించారు. హైదరాబాద్ మహానగర ప్రజలకు సింగూరు, మంజీరా డ్యామ్‌ల ద్వారా తాగునీరు అందుతుందని జగ్గారెడ్డి తెలిపారు. సింగూరు, మంజీరా డ్యామ్ నీళ్లు తాగలేదని చెప్పగలరా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. 2014లో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులు పూర్తి చేయాలని.. నాటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కోరితే వారిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు.

## వెనెజువెలాలో పరిస్థితులు ఆందోళనకరం- ప్రజల శ్రేయస్సు, భద్రతకు మా మద్దతు

మొదటి పేజి తరువాయి

వెనెజువెలాకు అనవసర ప్రయాణాలు పూర్తిగా నివారించాలని భారతీయ పౌరులను కోరింది. అలాగే ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలను తగ్గించాలని సూచించింది. కారాకాస్‌లోని భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులో ఉండాలి తెలిపింది

### సహాయం కోసం సంప్రదించవలసిన వివరాలు :

### మదురో వెంటనే విడుదల చేయాలి : చైనా

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను వెంటనే విడుదల చేయాలని అమెరికాను చైనా కోరింది. వెనెజువెలా ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రక్రియను ఆపాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని అమెరికాకు బీజింగ్ సూచించింది. అమెరికా చర్య అంతర్జాతీయ చట్టాలు, ప్రాథమిక నిబంధనలను, ఐరాస చార్టర్ సూత్రాల్ని స్పష్టంగా ఉల్లంఘించడమేనని చైనా





విదేశాంగ శాఖ తెలిపింది. లాటిన్ అమెరికా, కరేబియన్ లలో శాంతి, భద్రతలకు ముప్పు కలిగించే అమెరికా ఆధిపత్య ప్రవర్తనను చైనా గట్టిగా వ్యతిరేకిస్తుందని పేర్కొంది. అమెరికా నిర్ణయాన్ని ప్రమాదకర ఉదాహరణగా అభివర్ణించిన ఐరాస సోమవారం భద్రతా మండలి సమావేశం కావాలని కోరింది. మదురోను బంధించిన అమెరికా ఇప్పటికే ఆయనను న్యూయార్క్?ను తరలించింది. న్యూయార్క్ నగరంలోని డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేంద్రానికి (డీఈఏ) మదురోను తరలించారు. మదురో చేతులకు సంకెళ్లతో ఉన్న దృశ్యాలను అమెరికా విడుదల చేసింది. అందులో మదురోను ఇద్దరు అధికారులు డీఈఏ తరలిస్తున్నట్లుగా ఉంది. తర్వాత మదురోను న్యూయార్క్?లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్ (ఎండీసీ)కు తరలించనున్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్‌ను నియమిస్తున్నట్లు ఆ దేశ సుప్రీం కోర్టు ప్రకటించింది. ప్రభుత్వ పరిపాలనా కొనసాగింపు, దేశ రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. లిగా సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు, వామపక్ష గెరిల్లా నాయకుడు జార్జ్ ఆంటోనియో కుమార్తె అయిన డెల్సీ రోడ్రిగ్స్. ఆమె 1969లో వెనెజువెలా రాజధాని కారకాస్‌లో జన్మించారు. మదురో ప్రభుత్వంలో ఆమె కమ్యూనికేషన్, విదేశాంగ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2018లో ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షురాలి స్థానంతో పాటు ఆర్థిక, చమురు మంత్రిత్వ శాఖల మంత్రిగా కొనసాగారు. వెనెజువెలాలోని చమురు కోసం ట్రంప్ సుంకాల విధించిన వేళ దేశాన్ని ద్రవ్యోల్బణం నుంచి బయటపడేయడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. మదురోకు విశ్వసనీయురాలిగా పేరు తెచ్చుకున్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం! కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీకి ప్రియాంక గాంధీ సారథ్యం

మొదటి పేజి తరువాయి

ఈ కమిటీలో రాజ్యసభ ఎంపీలు సయ్యద్ నసీర్ హుస్సేన్, నీరజ్ డాంగి, అభిషేక్ దత సభ్యులుగా ఉన్నారు. తమిళనాడు, పుదుచ్చేరి కమిటీలకు ఛత్తీస్‌గఢ్ మాజీ ఉపముఖ్యమంత్రి టీఎస్ సింగ్ డియో ఛైర్మన్?గా ఉన్నారు. ఇందులో యశోమతి ఠాకూర్, జి.సి. చంద్రశేఖర్, అనిల్ కుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. బంగాల్ అసెంబ్లీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీకి బి.కె. హరిప్రసాద్? నేతృత్వం వహిస్తారు. ఆ కమిటీలో మహమ్మద్ జావేద్, మమతా దేవి, బి.పి.సింగ్ లు సభ్యులుగా ఉన్నారు. సంబంధిత రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు/ ఇన్?ఛార్జ్?లు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్?పీ నాయకులు, ఏఐసీసీ కార్యదర్శులు పదవి రీత్యా తమ తమ రాష్ట్రాల స్క్రీనింగ్ కమిటీలో సభ్యులుగా ఉంటారు.

### త్వరలోనే ఎన్నికలు

కేరళ, బంగాల్?, తమిళనాడు, పుదుచ్చేరి, అసోం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మరికొద్ది నెలల్లో జరగనున్నాయి. అయితే 126 మంది సభ్యులున్న అసోం అసెంబ్లీకి ఈ ఏడాది మార్చి - ఏప్రిల్?లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

### చేతులు కలిపిన విపక్ష పార్టీలు

ప్రస్తుతం అసోంలో బీజేపీ అధికారంలో ఉంది. దాని నుంచి అధికారం చేజిక్కించుకోవడానికి, కాంగ్రెస్?, సీపీఐ(ఎం), రైజోర్ దళ్, అసోం జాతీయ పరిషత్ (ఏజేపీ), సీపీఐ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, జాతీయ దళ్-అసోం (జేడీఏ), కర్బీ ఆంగ్లాంగ్‌కు చెందిన ఆల్? పార్టీ హిల్ లీడర్స్? కాన్ఫరెన్స్? (ఏపీహెచ్?ఎల్?సీ) పార్టీలు చేతులు కలిపాయి. ఆ పార్టీలన్నీ కలిసి ఒకే వేదిక నుంచి అసోం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నాయి. అసోం అసెంబ్లీలో మొత్తం 126 స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం బీజేపీకి 64 మంది సభ్యులు ఉండగా, దాని మిత్రపక్షలపై ఏజీపీకి 9, యూపీపీఎల్?కు 7, బీపీఎఫ్?కు 3 సభ్యులు ఉన్నారు. ఇక, విపక్ష శిబిరంలో కాంగ్రెస్?కు 26, ఏఐయూడీఎఫ్?కు 15, సీపీఐ(ఎం)కు 1 ఎమ్మెల్యే ఉన్నారు. వీరితోపాటు ఒక స్వతంత్ర శాసన సభ్యుడు కూడా అసోం అసెంబ్లీలో ఉన్నాడు. తమిళనాడులో ప్రస్తుతం స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే అధికారంలో ఉంది. అక్కడ పాగా వేయడానికి ఓ పక్క బీజేపీ గట్టి ప్రయత్నాలే చేస్తోంది. అయితే ప్రముఖ సినీ నటుడు, టీవీకే పార్టీ అధినేత అయిన విజయ్ మాత్రం, కాంగ్రెస్?తో పొత్తుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే కాంగ్రెస్‌కు అది చాలా ప్లస్ పాయింట్ అయ్యే అవకాశం ఉంది. కేరళలో పినరయి విజయన్? నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ అధికారంలో ఉంది. అయితే ఇటీవల జరిగిన లోకల్ బాడీ ఎలక్షన్స్?లో బీజేపీ కీలక స్థానాల్లో విజయం సాధించి, మంచి ఊపుమీద ఉంది. అందువల్ల కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఇప్పటి నుంచే రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం



సన్నద్ధం అవుతోంది. ప్రస్తుతం పుదుచ్చేరిలో ఎన్.రంగస్వామికి చెందిన ఎన్ఆర్ కాంగ్రెస్?, బీజేపీల సంకీర్ణ ప్రభుత్వం ఉంది. అయితే డీఎంకే, కాంగ్రెస్?ల కూటమి ఇక్కడ చాలా బలమైన ప్రతిపక్షంగా ఉంది. అందుకే ఈసారి అధికారం చేజిక్కించుకోవాలని ముందు నుంచే వ్యూహాలు రచిస్తోంది. బంగాల్?లో ప్రస్తుతం మమత బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్? పార్టీ అధికారంలో ఉంది. బీజేపీ ఇక్కడ చాలా బలంగా ప్రజల్లో దూసుకుపోతోంది. మరి కాంగ్రెస్ అక్కడ తన ప్రభావం చూపగలుగుతుందో, లేదో చూడాలి.

## సంక్రాంతి బంఫర్ ఆఫర్- ప్రజల ఖాతాల్లో రూ.3000 జమ చేయనున్న ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: పొంగల్ కానుకగా తమిళనాడు ప్రభుత్వం బంఫర్? ఆఫర్?ను ప్రకటించింది. రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.3000 నగదు జమచేయనున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వం ప్రకటించిన ఈ కానుకతో దాదాపు 2.22 కోట్ల మంది రేషన్‌కార్డు లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. సాధారణంగా తమిళనాడులో ప్రతి సంవత్సరం పొంగల్ పండగ సందర్భంగా ఆడవాళ్లకు చీరలు, మగవారికి దోవతులు, రూ.2000 నుంచి రూ.2500 వరకు నగదు అందిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కొన్ని సంవత్సరాల నుంచి అందించడం లేదు.

ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకోవాలి: సీఎం

తమిళనాడులో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, అక్కడి ప్రభుత్వం ప్రజలకు పొంగల్? కానుకతో పాటు నగదు కూడా అందించనుందని ఇదివరకు ఊహాగానాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వం ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకోవాలని తమిళనాడు ప్రభత్వం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. అయితే శ్రీలంక తమిళ పునరావాస శిబిరాల్లో నివసిస్తున్న కుటుంబాలకు కూడా ఈ ప్యాకేజీ వర్తించనుంది. దీని ద్వారా కిలో బియ్యం, కిలో చక్కెర, చెరకు గడలను ప్రభుత్వం అందించనుంది.

### జనవరి 8 నుంచి టోకెన్ల పంపిణీ

కాగా, పొంగల్? కానుకగా ప్రజలకు అందించే చీరలు, దోవతీలు అన్ని జిల్లాలకు ఇప్పటికే చేరుకున్నాయి. పొంగల్?కు ముందే రేషన్? షాపుల ద్వారా ప్రజలకు వీటిని అందజేయాలని ముఖ్యమంత్రి





అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన టోకెన్లు జనవరి 8వ తేదీ నుంచి అందించనున్నట్లు సమాచారం. అయితే ఈ పథకం కోసం తమిళనాడు ప్రభుత్వం రూ.6936కోట్ల నిధులను కేటాయించింది.

### ప్రజలకు ఈ కానుకలు సరిపోవు!

మరోవైపు తమిళనాడు ప్రభుత్వం సంక్రాంతి కానుకను ప్రకటించడంపై బీజేపీ నాయకురాలు తమిళిసై సౌందర?రాజన్ స్పందించారు. ఃడీఎంకే రూ.3000 ప్రకటించింది. త్వరలో ఎన్నికలు జరగనుండగా ఇంకా ఎక్కువ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. అయితే ప్రజల చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారి ఇవి సరిపోవుః అని పేర్కొన్నారు.

### కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం

మరోవైపు తమిళనాడులో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే), టీవీకే పార్టీల మధ్య గట్టిపోటీ ఉండనుంది. డీఎంకే కూటమిని వీడి టీవీకే కూటమిలో భాగస్వామ్యం వహించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అది కాంగ్రెస్‌లో అంతర్యుద్ధానికి దారి తీసింది. టీవీకేతో కూటమి ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందంటూ జరుగుతున్న ప్రచారానికి ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్, డేటా అనలిటిక్స్ ఛైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి ఆజ్యం పోశారు. ఈ వ్యవహారం రాష్ట్ర కాంగ్రెస్‌లో అంతర్యుద్ధానికి దారి తీసింది. టీవీకే కూటమిలో భాగస్వామ్యం వహించడానికే కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులు మొగ్గు చూపుతున్నారని, ఇందుకోసం రాష్ట్ర నిర్వాహకులు, జిల్లా అధ్యక్షుల మద్దతు కూడగట్టడం కోసం ప్రయత్నిస్తున్నారని సమాచారం. వారి సూచనల మేరకే విజయ్‌ను ప్రవీణ్ చక్రవర్తి రహస్యంగా కలిసినట్లు సమాచారం. మరోవైపు, కొత్త పార్టీని నమ్ముకుని రాష్ట్రంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఘనచరిత్ర కలిగిన డీఎంకే మైత్రిని వదులుకోవడం సరికాదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం, టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై గట్టిగా తమ అభిప్రాయాన్ని వినిపిస్తున్నారని తెలిసింది. విజయ్ ప్రభంజనం ఉండటంతో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి గెలుపు అనుమానమేనని, అలాంటప్పుడు అదే కూటమిలో కొనసాగితే నష్టం తప్పదని, విజయ్‌తో పొత్తు పెట్టుకుంటే అత్యధిక సీట్లు పొందవచ్చని, అధికారంలో భాగస్వామ్యం కూడా దక్కుతుందని రాహుల్ వర్గం అభిప్రాయపడుతోందని సమాచారం.

## లొంగిపోతున్న మావోయిస్టులు - కుటుంబాల్లో వెల్లివిరుస్తున్న ఆనందాలు

మొదటి పేజి తరువాయి

ఆయన కుటుంబ సభ్యుల్లో ఆనందం నెలకొంది. కరీంనగర్ జిల్లాలోని కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కంకణాల బాల్‌రెడ్డి, వీరమ్మ దంపతుల చివరి సంతానం రాజిరెడ్డికి ముగ్గురు అన్నలు, ఇద్దరు అక్కలున్నారు. వీరిలో పెద్దన్న మల్లారెడ్డి చనిపోగా, మరో ఇద్దరు సోదరులు గ్రామంలో వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారు. తల్లి వీరమ్మ ప్రస్తుతం కుమారులు, కూతుళ్ల వద్ద ఉంటుంది. కాల్వశ్రీరాంపూర్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రాజిరెడ్డి 1985లో పదో తరగతి పూర్తి చేశారు.

### పార్టీతో ప్రయాణం ఇలా :

పీపుల్స్‌వార్ సిద్ధాంతాలు, జననాట్య మండలి పాటలకు ఆకర్షితుడైన రాజిరెడ్డి 1992 నుంచి 1994 వరకు మిలిటెంట్‌గా పని చేశారు. పోలీసుల నిర్బంధం పెరగడంతో 1995లో పూర్తి స్థాయిలో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. 1996 నుంచి 2001 వరకు పెద్దపల్లి, జమ్మికుంట, కాల్వశ్రీరాంపూర్ ఏరియా కమిటీ సభ్యుడిగా పని చేశారు. 2002-03 వరకు పెద్దపల్లి ఏరియా కార్యదర్శిగా 2004-06 వరకు మంథని ఏరియా కార్యదర్శిగా పని చేశారు. 2006లో జిల్లా కమిటీ సభ్యుడిగా కొనసాగుతూనే ఏటూరునాగారం, మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా వ్యవహరించారు. 2021 నుంచి జేఎంఎండబ్ల్యూపీ (జయశంకర్, మహబూబాబాద్, ములుగు, వరంగల్, పెద్దపల్లి) ఏరియా కమిటీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. విశాఖపట్నం జిల్లా అరిలోవా ప్రాంతానికి చెందిన అడ్లూరి ఈశ్వరి అలియాస్ రాంకోను వివాహం చేసుకున్నారు. ‹సాంకేతిక పరిజ్ఞానం వినియోగం భారీగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టులు పోరాటం చేయడం అసాధ్యం. లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం మంచి పునరావాసం కల్పిస్తోంది. అనారోగ్యం కారణంగా నేను లొంగిపోయా. మిగతా వారూ లొంగిపోయి ఎవరి బతుకు వారు బతకాలి‹ - రాజిరెడ్డి, మావోయిస్ట్? మిగిలింది ఒక్కరే : మావోయిస్టు పార్టీలో పేరొందిన నేతలు లొంగిపోవడం, మరికొందరు ఎన్‌కౌంటర్‌లలో మృత్యువాత పడటంతో ఇన్నాళ్లు పెద్దపల్లి జిల్లా నుంచి ఇద్దరే మిగిలారు. అందులో తాజాగా కంకణాల రాజిరెడ్డి లొంగుబాటుతో మంథని మండలం శాస్త్రులపల్లికి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు మల్ల రాజిరెడ్డి మాత్రమే ఉన్నారు. రాజిరెడ్డి తల్లి, వీరమ్మ మాట్లాడుతూ, ‹నేను వృద్ధాప్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నాను. ఇన్నాళ్లు బతికున్న నాకు చిన్న కుమారుడిని చూడనుండటం ఆనందంగా ఉంది.‹ అని అన్నారు. ఇకపై కుటుంబంతో హాయిగా : మావోయిస్ట్?లు అంతా ఇలా లొంగిపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషిస్తున్నారు. ఉద్యమ బాట పట్టిన తమ పిల్లలు ఇన్నాళ్లకు జనజీవన స్రవంతిలో కలిసినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఇప్పటి వరకు లొంగిపోయిన మావోయిస్టులకు కొత్త జీవితం ప్రారంభించేందుకు ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుంది. అంతేకాకుండా కొంత డబ్బు ఇచ్చి వారి మనుగడకు సాయపడుతుంది.



అందుకే లొంగిపోతున్నారు : ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పోలీసుల అమరవీరుల దినోత్సవం రోజున ఇచ్చిన పిలుపు మేరకు వీళ్లంతా వచ్చి లొంగిపోయారు. 2025 నుంచి ఇప్పటి వరకు 509 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోవడానికి ప్రధాన కారణం 2026 మార్చి 31 వరకు కొత్త ప్రాంతాలకు వెళ్లాలని మావోయిస్టు పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయి. తెలియని ప్రాంతాలకు వెళ్లడం, నిత్యావసర వస్తువులు సరైన సమయంలో అందకపోవడం, కీలక నాయకులే లొంగిపోతున్న నేపథ్యంలో కిందిస్థాయి మావోయిస్టులు లొంగిపోయేందుకు ముందుకు వచ్చారు.

## కాంగ్రెస్ నాయకులకు తీపి కబురు.. జనవరి 15 లోపు అధ్యక్షుల నియామకం

కాంగ్రెస్?లో పార్టీ పదవుల విషయంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీపి కబురు చెప్పారు. 4 రోజుల్లో డీసీసీ (ఐజజ) కార్యవర్గ కూర్పుపై నివేదిక ఇవ్వాలని టీపీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశించారు. ఈనెల 15వ తేదీలోపు మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలు అవ్వాలన్నారు. ఇవాళ డీసీసీ, టీపీసీసీ ఉపాధ్యక్షులతో జూమ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యవర్గం కూర్పువిషయంలో మహేశ్ కుమార్ గౌడ్ కీలక ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఈ నెల 8వ తేదీన గాంధీ భవన్ లో టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించడంపై దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

### డిండి ప్రాజెక్టుకు నీళ్లు తరలించే ప్రతిపాదన

### సరికాదు.. ఎంపీ డీకే అరుణ

### పదవులు ఎవరికి దక్కేనో?:

జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యవర్గం కోసం అధికార పార్టీలో కసరత్తు మొదలైంది. ఇటీవల పార్టీ జిల్లా అధ్యక్షులను అధిష్ఠానం ప్రకటించినా కార్యవర్గం ఏర్పాటు చేయలేదు. ఈ నేపథ్యంలో డీసీసీ కార్యవర్గం కూర్పులో తమకు అవకాశాలు దక్కుతాయని ఆశిస్తున్న వారు పార్టీ నిర్ణయంపై ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అయితే కాంగ్రెస్ జిల్లా కార్యవర్గం ఏర్పాటు విషయంలో గతంలోనే టీపీసీసీ మార్గదర్శకాలు సైతం జారీ చేసింది. వీటికి అనుగుణంగా మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు పార్టీ నేతలు జిల్లాల్లో పర్యటించి ఆశావహుల నుంచి దరఖాస్తులు సైతం స్వీకరించారు. దీంతో జనవరి 1 తర్వాత ఎప్పుడైనా జాబితా వెలువడవచ్చని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో మరో నాలుగు రోజుల్లో డీసీసీ కార్యవర్గం కూర్పుపై నివేదిక ఇవ్వాలని మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశించడంతో పార్టీ పదవులు ఎవరికి దక్కబోతున్నాయనేది ఆసక్తిగా మారింది.

# సంపాదకీయం

## అముద్రిత కావ్యంలో 'కాకాసుర వృత్తాంతం'

ఆవంచ రామనార్యుని కుమారుడైన భావన కవి రచించిన కావ్యం 'రఘు రామ విజయము'. ఈ కావ్యానికి ఉపోద్ఘాతంగా ఉన్న పద్యాల వలన దీని నేపథ్యం తెలుస్తుంది. ఏదైనా ఒక ప్రబంధం రచించాలన్న ఆలోచనలో ఉన్న ఈ కవి ఒకనాడు గోస్తనీ నదికి వెళ్ళాడట. నదిలో స్నానం చేసి, ఆ నదీతీరంలో కూర్చుని ఇష్టదైవమైన శ్రీమల్లిపూడి రాజగోపాల దేవుడిని మనసులో స్మరించి కనులు మూసుకున్నాడు. ఆ దేవుడు మనోవీధిలో ప్రత్యక్షమై స్కంద పురాణంలో భాగంగా ఉన్న రామాయణ కథలన్నిటినీ సంగ్రహించి ఒక కావ్యంగా రాసి తనకు అంకితం ఇవ్వమని కోరాడు. అలా ఆ రాజగోపాల దేవుడి కోరిక మేరకు భావన ఈ 'రఘురామ విజయము' రచించాడు. ఈనాటికీ అముద్రితంగా మిగిలి ఉన్న ఈ కావ్యం రాత ప్రతి 'మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారం'లో అందుబాటులో ఉంది. మంకాల దొరసామయ్య పంతులు రాసిన ఈ రాతప్రతిలో 324 పుటలు ఉన్నాయి. వేరే ఒక ఒరిజినల్ ప్రతికి ఇది నకలు ప్రతి. ఎనిమిది ఆశ్వాసాలలో కావ్యం సంపూర్ణంగా ఉంది. మొదటి ఆశ్వాసం చదివిన మీదట, ఇది ముద్రణకు పనికిరానిదిగా వదిలేయాల్సిన కావ్యంగా నాకు కనపడలేదు. కవిత్వం అంత ప్రౌఢంగానూ, మరీ సరళంగానూ కాక మధ్యస్తంగా ఉంది. ఈ కావ్యంలోని ద్వితీయాశ్వాసంలో కాకాసుర వృత్తాంతం ఉంది. ఈ 'కాకాసుర వృత్తాంతం' వాల్మీకి రామాయణంలో 'సుందరకాండ'లో సీతమ్మ పాత సంగతులను జ్ఞాపకం చేసుకుంటూ, హనుమంతుడికి చెప్పిన కథగా ఉంది. ఈ 'రఘురామ విజయము'లో భావన కవి దీనిని ముందుకు తెచ్చి కాలక్రమానుసారంగా అయోధ్యకాండలో చెప్పాడు. అయ్యలరాజు రామ భద్రుడు రచించిన 'రామాభ్యుదయం' కావ్యంలో మాత్రమే 'కాకాసుర వృత్తాంతా'న్ని 'సుందరకాండ'లో సీతమ్మ జ్ఞాపకంలా కాకుండా అది జరిగిన కాలంలో జరుగుతున్నట్లుగా చెప్పారు. ఇతర తెలుగు కావ్యాలు అన్నిటిలోనూ ఇది సీతమ్మ జ్ఞాపకమే. అయితే 'రామాభ్యుదయం'లో రామభద్రకవి 'అయోధ్యకాండ'లో కేవలం ఆరు పద్యాలలో సంక్షిప్తంగా ఈ వృత్తాంతాన్ని ముగించాడు. 'రామాభ్యుదయం'లో పద్యాలనూ, ఈ భావన కవి 'రఘురామ విజయము'లోని పద్యాలనూ పక్కపక్కనే పెట్టుకుని చదివితే, భావన కవి ఈ వృత్తాంతాన్ని వర్ణించి నిర్వహించిన తీరు ఎంతో మెరుగ్గా కనపడుతుంది. 23 పద్యాలు, 3 వచనాలలో భావన కవి రసరమ్యంగా ఈ 'కాకాసుర వృత్తాంతం' ఘట్టాన్ని రచించాడు. అముద్రిత కావ్యం కావడం వలన ఇప్పటి వరకు తెలుగు పండితుల/ పాఠకుల దృష్టిలో పడని ఈ ఘట్టంలోని కొన్ని పద్యాలను, కథాసూత్రానికి భంగం కలగకుండా ఉండడాని కోసం అవసరమైన చిరు వ్యాఖ్యలతో, ఇక్కడ పొందుపరుస్తున్నాను.

# ఉజ్జ్వల భవితకు గ్రీన్ స్కిల్స్



ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారుతోంది. వాతావరణ మార్పులు, కర్బన ఉద్గారాల నియంత్రణ, పర్యావరణ బాధ్యత వంటి అంశాలు ప్రభుత్వ విధానాలు, కార్పొరేట్ వ్యూహాలు, పెట్టుబడుల నిర్ణయాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి. భారత్ సహా ప్రపంచమంతా హరిత ఆర్థిక వ్యవస్థ (గ్రీన్ ఎకానమీ) వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పు భారత యువతకు ఉపాధిని పెంచుతుందా, అవకాశాలను తగ్గిస్తుందా అన్నది ఇప్పుడు కీలక ప్రశ్న. ప్రపంచవ్యాప్తంగా హరిత పరిశ్రమలకు సంబంధించిన ఉద్యోగాలకు డిమాండు ఎంతో వేగంగా పెరుగుతోందని 'లింక్డిన్' ఇటీవల విడుదల చేసిన 'గ్రీన్ స్కిల్స్ రిపోర్ట్' స్పష్టీకరిస్తోంది. అదే సమయంలో మనదేశంలో గిరాకీకి తగిన స్థాయిలో వృత్తి నిపుణులు లేరన్న విషయాన్ని అది గుర్తుచేస్తోంది. ప్రపంచమంతా హరిత సాంకేతిక మార్పుల దిశగా అడుగులు వేస్తున్న సందర్భంలో, నైపుణ్యాల కొరత మూలంగా కొత్త అవకాశాల్ని అందిపుచ్చుకోవడంలో భారతీయ యువత వెనకంజ వేసే ప్రమాదం ఉంది.

### బహుళ రంగాల్లో ఉద్యోగాలు

గ్రీన్ ఉద్యోగాలు అంటే ఇప్పటికీ చాలామందికి సౌర ప్యానెల్ ఇంజినీర్లు, విండ్ టర్బైన్ టెక్నీషియన్లే గుర్తుకొస్తారు. గ్రీన్ ఉద్యోగాలు ఇప్పుడు బహుళ రంగాలకు విస్తరించాయి. ఈఎస్‌జీ అనలిస్టులు, సస్టైయినబిలిటీ కన్సల్టెంట్లు, క్లైమేట్ రిస్క్ మేనేజర్లు, కార్బన్ అకౌంటింగ్ నిపుణులు, గ్రీన్ ఫైనాన్స్ వృత్తినిపుణులు, సప్లై చైన్ సస్టైయినబిలిటీ మేనేజర్లు వంటి కొలువులు వేగంగా పెరుగుతున్నాయి. ఈ ఉద్యోగాలకు కేవలం పర్యావరణంపై అవగాహన సరిపోదు. ఫైనాన్స్, చట్టం, పాలసీ, డేటా అనలిటిక్స్ వంటి రంగాలపై సమగ్ర అవగాహన అవసరం. ఇక్కడే భారతదేశ విద్యా వ్యవస్థలోని లోపం బయట పడుతోంది. 'లింక్డిన్' నివేదిక ప్రకారం, విశ్వవిద్యాలయాల నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు ఈ నైపుణ్యాలతో సిద్ధంగా ఉండటం లేదు. చాలా భారతీయ కళాశాలలు ఇప్పటికీ సస్టైయినబిలిటీని ఒక ఐచ్ఛిక అంశంగానే చూస్తున్నాయి. ఇదంతా గ్రీన్ ఎకానమీ అవసరాలకు సరిపోదు. అలాగని మనదేశంలో పరిస్థితి పూర్తిగా నిరాశాజనకంగానే ఉందని చెప్పలేం. కొన్ని విద్యా సంస్థలు ఇప్పటికే మార్పును గుర్తించి ముందడుగు వేశాయి. ఢిల్లీలోని 'టెరి' స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ సంస్థ సస్టైయినబిలిటీ మేనేజ్‌మెంట్, క్లైమేట్ సైన్స్, పాలసీల్లో ఎంబీఏ కోర్సును అందిస్తూ గ్రీన్ స్కిల్స్ విద్యలో భారత్‌కు మార్గదర్శకంగా నిలుస్తోంది. మద్రాస్, ఢిల్లీ ఐఐటీలు, ఐఐఎస్సీ బెంగళూరు వంటి సంస్థలు రెన్యూవబుల్ ఎనర్జీ, క్లైమేట్ సైన్స్, సస్టైయినబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై శిక్షణ, పరిశోధన అందిస్తున్నాయి. బిజినెస్ విద్యలో కూడా మార్పు కనిపిస్తోంది. ఐఐఎం అహ్మదాబాద్, బెంగళూరు, డీవోఎంఎస్-నల్సార్, ఎక్స్ఎల్ఆర్ఐ వంటి ప్రముఖ బిజినెస్ స్కూల్స్ ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్), రెస్పాన్సిబుల్ బిజినెస్, సస్టైయినబుల్ ఫైనాన్స్ వంటి ఎలెక్టివ్ కోర్సులను ప్రవేశపెట్టాయి. టిస్, అశోకా యూనివర్సిటీ, ఒ.పి.జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలు సస్టైయినబిలిటీ, పర్యావరణ పాలసీ, క్లైమేట్ గవర్నెన్స్‌పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. అయితే ఇలాంటివన్నీ కొద్దిమంది విద్యార్థులకే అందుబాటులో ఉండటం మరో సమస్య. గ్రీన్ స్కిల్స్ విషయంలో ఇతర దేశాలు ఎంతో ముందున్నాయి. హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ ప్రధాన అధ్యయనంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ వర్సిటీలు సస్టైయినబిలిటీ విద్యకు ప్రపంచ కేంద్రాలుగా గుర్తింపు పొందాయి. ఇన్‌సీడ్, యేల్ వంటి సంస్థలు ఎంబీఏలో సస్టైయినబిలిటీ, క్లైమేట్ ఫైనాన్స్, ఎనర్జీ ట్రాన్సిషన్ వంటి ప్రత్యేక కోర్సులను అందిస్తున్నాయి. ఈ సంస్థల్లో సస్టైయినబిలిటీ కీలకం. సంప్రదాయ పరిశ్రమల్లో కూడా గ్రీన్ స్కిల్స్ నిపుణుల అవసరం పెరుగుతోంది. తయారీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసులు, ఐటీ, కన్సల్టింగ్, స్థిరాస్తి వంటి రంగాల కంపెనీలు సస్టైయినబిలిటీ సంబంధిత నైపుణ్యాలను ఆశిస్తున్నాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు గ్రీన్ ఫైనాన్స్, క్లైమేట్ రిస్క్ అసెస్‌మెంట్, ఈఎస్‌జీ రిపోర్టింగ్ నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులను కోరుకుంటున్నాయి. ఐటీ, టెక్నాలజీ కంపెనీలు ఎనర్జీ ఎఫిషియెన్సీ, కార్బన్ ఫుట్‌ప్రింట్ మానిటరింగ్, సస్టైయినబుల్ డేటా సెంటర్లపై పనిచేసే నిపుణులను నియమించుకుంటున్నాయి. ఇలాంటి గ్రీన్ నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులకు కెరీర్ అవకాశాలు విస్తృతమవుతున్నాయి. వేతనాలు కూడా ఇతర సాధారణ నైపుణ్యాల కంటే మెరుగ్గా లభిస్తున్నాయి.

### యువతకు సంకేతం

గ్రీన్ స్కిల్స్ భవిష్యత్ ఉద్యోగ మార్కెట్‌కు కేంద్రబిందువుగా మారనున్నాయి. ఈ పరిణామాలు భారత యువతకు స్పష్టమైన సంకేతాన్నిస్తున్నాయి. ప్రపంచస్థాయి ఉద్యోగ మార్కెట్ హరిత నైతపుణ్యాలకే ప్రాధాన్యం ఇస్తోంది. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే విద్యా వ్యవస్థ, పరిశ్రమలు, ప్రభుత్వాలు సమష్టిగా కృషి చేయాలి. గ్రీన్ స్కిల్స్‌ను ప్రధాన విద్యలో భాగంగా చేయాలి. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఎకనామిక్స్ వంటి కోర్సులేవైనా- సస్టైయినబిలిటీ, క్లైమేట్ లిటరసీ తప్పనిసరి కావాలి. పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య బలమైన అనుసంధానం అవసరం. ఉద్యోగ మార్కెట్‌లో వస్తున్న మార్పులకు తగినట్లుగా సిలబస్ కూడా వేగంగా మారుతుండాలి. ప్రభుత్వ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు గ్రీన్ రంగాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. యువత మారుతున్న మార్కెట్‌ను అర్థం చేసుకుని గ్రీన్ స్కిల్స్ నేర్చుకోవాలి. లింక్డిన్ నివేదికను మన దేశానికి ముందస్తు హెచ్చరికగా భావించాలి. భారత్ ఈ మార్పులకు నాయకత్వం వహిస్తుందా, నైపుణ్య లేమితో వెనకబడుతుందా... అనేది కాలమే నిర్ణయిస్తుంది.

# కారడవులను కాపుగాసే ఏఐ!




దేశంలో ఎనిమిది కోట్లకుపైగా హెక్టార్లలో అడవులు విస్తరించాయి. జీవ వైవిధ్యానికి నిలయాలైన అరణ్యాలు... కర్బన నిల్వలు, వాతావరణ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. విస్తీర్ణం, సాంద్రత తగ్గుదల, వనరుల దుర్వినియోగం, అగ్నిప్రమాదాలు, వాతావరణ మార్పులు వంటి తీవ్ర సవాళ్లను అడవులు ఎదుర్కొంటున్నాయి. సంప్రదాయ అటవీ నిర్వహణ పద్ధతులతో వీటిని అధిగమించడం కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో అటవీ సంరక్షణ, సమర్థ నిర్వహణలో కృత్రిమ మేధ(ఏఐ) ఆశాకిరణంగా కనిపిస్తోంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో ఏఐ వినియోగం విస్తృతమవుతోంది. అటవీశాఖ పనితీరును మెరుగు పరచడంలోనూ ఇది బహుళ ప్రయోజనకారిగా పనిచేసే అవకాశం ఉంది. అటవీశాఖ దగ్గర దశాబ్దాల సమాచారం ఉంది. ఏఐతో దీన్ని విశ్లేషించడం ద్వారా వన్యప్రాణులు తరచూ సంచరించే ప్రదేశాలను ముందుగానే గుర్తించవచ్చు. టేకు, ఎర్రచందనం వంటి కలపనిచ్చే వృక్ష జాతులు విస్తరించిన ప్రాంతాల్లో ఏఐతో గట్టి నిఘా పెట్టడం, చెట్లు నరికే వ్యక్తులనూ సమూహాలను గుర్తించడం, మనుషులకు వన్యప్రాణులకు మధ్య జరిగే సంఘర్షణ ప్రదేశాలను గమనించడం, వాటిని నివారించడానికి తగిన చర్యలను తీసుకోవడం సాధ్యమవుతుంది. విస్తారమైన డేటాను విశ్లేషించడం, అంచనా నివేదికలను రూపొందించడం వంటి సామర్థ్యాలు కలిగిన ఏఐ- అడవుల నిర్వహణ, సంరక్షణలో ఆధునిక సాంకేతికత సాయాన్ని పొందే అవకాశాన్ని కల్పిస్తోంది. అటవీ పర్యవేక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, వనరుల అక్రమ వినియోగాన్ని అరికట్టడం, వాతావరణ మార్పులను ముందుగానే గుర్తించడం, వాటిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడం తదితర అంశాల్లోనూ ఏఐ వాడకం వేగంగా విస్తరిస్తోంది.

### తక్షణ హెచ్చరికలకు...

అనేక ప్రాంతాల్లో విస్తరించిన అరణ్యాల్లో ఎక్కడో కొన్ని ప్రదేశాల్లో అటవీ ప్రాంతాల ఆక్రమణ, వనరుల దోపిడీ వంటివి జరుగుతూనే ఉంటాయి. అటువంటి ప్రదేశాలను కాలినడకన గస్తీ తిరిగే సిబ్బంది గుర్తించడంలో ఆలస్యం జరగవచ్చు. డ్రోన్లు, ఏఐ ఆధారిత పరికరాల ద్వారా వాటిని గుర్తించి, తక్షణమే సిబ్బంది అక్కడికి చేరుకుని నష్టాన్ని అరికట్టవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భూఆధారిత సమాచార వ్యవస్థ (జీఐఎస్) ఉపగ్రహ చిత్రాలను ఉపయోగిస్తూ అటవీ ప్రాంతాల్లో సంభవించే మార్పులను తరచూ అధ్యయనం చేస్తూ, వాటికిగల కారణాలను విశ్లేషించి, అటవీ నిర్వహణ తీరును మెరుగుపరిచే కృషి జరుగుతోంది. నాగార్జున సాగర్, అమ్రాబాద్, కవ్వాల్ వంటి పులుల సంరక్షణ కేంద్రాల్లో పులుల కదలికలు, పర్యవేక్షణకు ఎం-స్ట్రైప్స్ వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. అగ్నిప్రమాదాలకు సంబంధించిన చారిత్రక డేటా, వాతావరణ పరిస్థితుల ఆధారంగా ప్రమాదం సంభవించడానికి అవకాశం ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించవచ్చు. ఈ క్రమంలో ఏఐ ఆధారిత పరికరాలు తక్షణ హెచ్చరికలను అందిస్తూ అగ్నిమాపక సిబ్బందికి సహాయ పడుతున్నాయి. దీనివల్ల విపత్తువేళ స్పందన సమయం 20-40శాతం తగ్గినట్లు వెల్లడైంది. శబ్ద పర్యవేక్షణ ద్వారా పక్షుల కిలకిలలు, పులుల గర్జనలు వంటి వాటిని ఏఐ సాంకేతికత విశ్లేషిస్తోంది. వివిధ జీవజాతులను గుర్తిస్తోంది. కెమెరా ట్రాప్స్ ద్వారా సేకరించిన లక్షల సంఖ్యలోని చిత్రాలను ఏఐ వర్గీకరిస్తూ మానవ శ్రమను తగ్గిస్తోంది. అస్సాం, కేరళలో ఏనుగుల విషయంలో వినియోగించిన ఏఐ ఆధారిత సాంకేతిక ఉపకరణాలు మానవ-జంతు ఘర్షణలను తగ్గించాయి.

### వేటగాళ్లపై నిఘాకు...

అటవీ పరిరక్షణ, నిర్వహణలో ఏఐ సాంకేతికతను వాడే విషయంలో కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. స్థానిక జాతులు, నేల నాణ్యత, వన్యప్రాణుల కదలికలపై డేటా లభ్యత తక్కువగా ఉంటోంది. మౌలిక వసతుల లోపం, ఇంటర్నెట్, విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతాల్లో ఏఐ ఉపకరణాలను వినియోగించడం కష్టమవుతుంది. ఏఐ పరికరాలు ఖరీదైనవి, పైగా సిబ్బంది శిక్షణకు అధిక వ్యయం అవుతుంది. ఇలాంటి సమస్యలను అధిగమించాల్సిన అవసరం ఉంది. ఏఐ ద్వారా నేల ఆరోగ్యం, కార్బన్ స్థాయులు, వేటగాళ్ల కార్యకలాపాలను పర్యవేక్షించే స్మార్ట్ సెన్సర్లను అభివృద్ధి చేసుకోవాలి. జాతీయ హరిత మిషన్ కింద ఏఐ వినియోగానికి విధానపరమైన ప్రోత్సాహం అందించాలి. జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం, గ్రామస్థులు, విద్యార్థులు మొబైల్ యాప్‌ల ద్వారా అక్రమ కార్యకలాపాలను ప్రభుత్వానికి నివేదించడం వంటి పనులు చేపట్టవచ్చు. అటవీ సంరక్షణలో సమర్థ పర్యవేక్షణ, తక్షణ చర్యలు మొదలు అంచనా, విశ్లేషణల దాకా ఏఐ కీలకపాత్ర పోషిస్తుంది. రాబోయే కాలంలో సవాళ్లను మరింత సమర్థంగా అధిగమిస్తూ అందరి సహకారంతో ముందుకు సాగితే- ఏఐ ఆధారిత అటవీ నిర్వహణలో భారత్ ప్రపంచానికే మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో అటవీ విభాగాలను ఆధునీకీకరించడం, కొత్త సాంకేతికతను, పరికరాలను, మెలకువలను సమకూర్చడం అవసరం.

# సడుగులిరిగిన సర్కారీ వైద్యం




రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఉన్న బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాలలో ఇటీవల ఫుడ్ పాయిజన్ అయి 66 మంది చిన్నారులు దవాఖాన పాలయ్యారు. కింగ్ కోఠి జిల్లా దవాఖానలో చేరిన ఆ చిన్నారులు కడుపునొప్పితో బాధపడుతుంటే ఇరవై నాలుగు గంటలైనా కనీసం వైద్య పరీక్షలు చేయలేదు. ఇంత నిర్లక్ష్యమేమిటని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించగా అధికారులు నీళ్లు నమిలారు. మార్పుమార్పు అంటూ ఏరికోరి తెచ్చుకున్న కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ వ్యవస్థలు నిద్రావస్థలోకి చేరాయనడానికి కింగ్ కోఠి దవావఖాన ఉదంతమే ఓ ఉదాహరణ. పేదవాడికి నాణ్యమైన వైద్యమందించడంలో ప్రభుత్వ దవాఖానలు పూర్తిస్థాయిలో విఫలమయ్యాయి. సర్కార్ వైద్యం దూరమవుతుండటంతో సొంత పైసలు పెట్టుకొని కార్పొరేట్ దవాఖానల మెట్లు ఎక్కుతున్న తెలంగాణం నేడు మన కండ్లముందు కనిపిస్తున్నది. నాడు కేసీఆర్ సర్కార్ వైద్యరంగానికి పెద్దపీట వేసి పేదవాడి చెంతకు ఉచిత వైద్యాన్ని తీసుకొచ్చింది. బస్తీ దవాఖానలు మొదలుకొని వైద్య కళాశాలల ఏర్పాటు వరకు నాణ్యమైన వైద్యం కోసం కేసీఆర్ సర్కార్ ఎంతగానో కృషిచేసింది. ఉచితంగానే 134 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పేదవాడి ప్రాణాన్ని నిలిపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. కానీ, నేడు చిన్న రోగాలకు కూడా మందులు దొరక్క ప్రైవేట్ చుట్టూ తిరగాల్సిన దుస్థితి పట్టడం బాధాకరం. స్కానింగ్ మిషన్లుంటే సిబ్బంది ఉండరు.. సిబ్బంది ఉంటే యంత్రాలు పనిచేయవు. చేసేదేమీ లేక పేదలు అప్పులు తెచ్చి ప్రైవేట్ డయగ్నోస్టిక్ సెంటర్ల బాట పడుతుండ్రు. నాటి సర్కార్ దవాఖానల్లో ప్రసవాలు పెంచేందుకు బీఆర్ఎస్ సర్కార్ కృషి చేసింది. అందులో భాగంగా కేసీఆర్ కిట్ పథకాన్ని తీసుకొచ్చి గర్భిణులకు బాసటగా నిలిచింది. పైసా ఖర్చులేకుండా కాన్పు చేసి క్షేమంగా తల్లీబిడ్డలను ఇంటికి చేర్చే బాధ్యతను తీసుకున్నది. ఆ చొరవతో పెరిగిన కాన్పుల రేట్ నేడు కాంగ్రెస్ పాలనలో అమాంతం పడిపోయింది. కేసీఆర్ కిట్‌ను నిలిపివేయడమే అందుకు కారణం. ఇదేనా ప్రజాపాలన అంటే? నేటికీ పేదల పెద్దాసుపత్రులుగా పేరుగాంచిన గాంధీ, ఉస్మానియా దవాఖానల్లో ఔషధాలు, సిబ్బంది కొరత తీవ్రంగా వెంటాడుతున్నది. ఖాళీ పోస్టులను భర్తీ చేయాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. గత ప్రభుత్వంలో వైద్యశాఖపై రోజుల తరబడి సమీక్షలు నిర్వహించేవారు. నేడు వాటిని పట్టించుకున్న పాపాన పోలేదు. ఇదే కింగ్ కోఠి జిల్లా దవాఖానలో సిబ్బంది లేరని ల్యాబ్‌కు తాళం వేసుకోవడం దారుణం. గాడితప్పిన వైద్యాన్ని తీర్చిదిద్దిన కేసీఆర్‌కు జనాలు జేజేలు పలుకుతున్న తరుణంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. పేదల ఆరోగ్యంపై విషం చిమ్ముతున్నది. ఇదేనా రేవంత్ చెప్తున్న రైజింగ్ తెలంగాణ? వైద్యరంగం పూర్తిగా ఫాలింగ్ డానికి కారకులెవరు? పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలను బలిచేయడం ఎంత వరకు సబబు? ఈ వ్యవస్థను సరిదిద్దకుంటే సామాన్యుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయి. ఈ విపత్కర సమయంలో అందరం ఒక్కటై గళమెత్తాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆకాంక్ష
సోమవారం-05 - జనవరి - 2026

## భక్తులతో కిటకిటలాడిన మెదక్ జిల్లా

# ఏడుపాయల వనదుర్గామాత ఆలయం.

### మంజీర తీరంలో పుణ్యస్నానాలు.. మూడు గంటల పాటు ఉచిత దర్శనం..





మెదక్,**ఆకాంక్ష జనవరి 04:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామ శివారులో స్వయంభువుగా వెలసిన ఏడుపాయల వనదుర్గామాత ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సెలవు దినం కావడంతో రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు.కర్ణాటక, మహారాష్ట్ర, షోలాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి.భక్తులు మంజీర నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి తలనీలాలు సమర్పించారు. ఓరి బియ్యాలు, డబ్బు చప్పులతో బోనాలు సమర్పిస్తూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం అంతటా నామస్మరణతో పాటు శివసత్తుల జయఘోషతో మారుమోగింది. అమ్మవారి దర్శనం కోసం ఉచిత క్యూలైన్లలో భక్తులు గంటల తరబడి వేచిచూశారు. ఉచిత దర్శనానికి సగటున మూడు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఎండోమెంట్ శాఖ కార్య నిర్వాహణ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ సిబ్బంది, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. క్యూలైన్ల నియంత్రణ, భద్రతా ఏర్పాట్లతో పాటు దర్శన సౌకర్యాలను సమర్థంగా నిర్వహించారు. అయితే భక్తులకు సరిపడా బస్సు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆలయానికి వచ్చే, వెళ్లే మార్గాల్లో రవాణా సౌకర్యాల కొరతతో అనేక మంది భక్తులు గంటల తరబడి వేచిఉండాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని స్థానికులు, భక్తులు కోరుతున్నారు. భవిష్యత్తులో పండుగలు, సెలవు దినాల్లో అదనపు రవాణా సౌకర్యాలు కల్పిస్తే భక్తులకు మరింత ఉపశమనం కలుగుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# బోనస్ కోసం అన్నదాతల ఎదురుచూపులు

### ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి రెండు నెలలైనా ఖాతాల్లోకి రాని నిధులు...

మెదక్, **ఆకాంక్ష జనవరి 04:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో వరి బోనస్ డబ్బుల కోసం అన్నదాతలు ఎదురుచూపులు చూస్తున్నారు. కాంగ్రెస్ ఆర్ గ్యారంటీలో భాగంగా ప్రభుత్వం వరి బోనస్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాపన్నపేట మండలం ఏడుపాయల నాగ్సాన్పల్లి గ్రామానికి చెందిన కనకయ్య, శేకయ్య, దుర్గయ్య తదితర రైతులు గత రెండు నెలల క్రితం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని విక్రయించారు. అయితే ఇప్పటి వరకు బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బోనస్ నిధులు రాకపోవడంతో రోజువారీ అవసరాలు తీర్చుకోవడం, అప్పులు చెల్లించడం కష్టంగా మారిందని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా రానున్న వరి నాట్లకు అవసరమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి బోనస్ డబ్బులు ఎంతో ఉపయోగ పడతాయని, ఆలస్యం వల్ల సాగు పనులు ప్రభావితమయ్యే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అప్పగించిన వెంటనే నిధులు జమ అవుతాయని నమ్మి రైతులు ధాన్యం విక్రయించారని, కానీ రెండు నెలలు గడిచినా బోనస్ అందక పోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ముగిసి, రబీ సాగుకు సన్నద్ధమవుతున్న ఈ సమయంలో బోనస్ ఆలస్యం రైతులపై అదనపు భారంగా మారిందని తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఆలస్యం లేకుండా రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ చేయాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. రైతు సంక్షమమే లక్ష్యమని చెప్పే ప్రభుత్వం, బోనస్ విషయంలో చూపుతున్న జాప్యాన్ని తొలగించి అన్నదాతలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ఘనంగా మండల స్థాయి అండర్

# 16 చెస్ టోర్నమెంట్ పోటీలు..

### విజేతలకు బహుమతులు ప్రధానం..




నాగర్‌కర్నూల్ టౌన్,**ఆకాంక్ష జనవరి 04:** పాలెం సుబ్బయ్య శతజయంతి ఉత్సవాలలో భాగంగా సోమవారం పాలెం శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో మండల స్థాయి అండర్ఉ16 చెస్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని 20 పాఠశాలలకు చెందిన 60 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ చెస్ టోర్నమెంట్‌కు ఆర్థిక సహాయం అందించినవారు ప్రముఖులు శ్రీ మోహన్ బాబు రెండవ కుమారుడు శ్రీ రఘు బాబుఉదీప్తిల కుమారులు వేదాంశ్, ఈశాన్. అమెరికాకు చెందిన వీరి సహకారంతో విద్యార్థులకు నాణ్యమైన వేదిక కల్పించగలిగామని నిర్వాహకులు తెలిపారు.పోటీల్లో సోషల్ వెల్ఫేర్ పాఠశాల, బిజినపల్లికి చెందిన విద్యార్థి మానస్ మొదటి బహుమతిని కైవసం చేసుకోగా, అదే పాఠశాలకు చెందిన శశిదా ద్వితీయ బహుమతి సాధించారు. తృతీయ బహుమతి వేదాంశ్ హైస్కూల్, బిజినపల్లికి చెందిన జునాద్ నవాజ్‌కు లభించగా, నాల్గవ బహుమతి బిజినపల్లి బాలికల పాఠశాల విద్యార్థిని యాస్మిన్‌కు దక్కింది. ప్రత్యేక బహుమతులు సోషల్ వెల్ఫేర్ బిజినపల్లికి చెందిన మహిత్‌కు, బాలికల పాఠశాల విద్యార్థిని హేమంత్‌కు, నందిబద్ద మనకు చెందిన త్రినేత్రకు, వైష్ణవికి అందజేశారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అగ్రికల్చర్ కాలేజ్ అసోసియేట్ డీన్ శ్రీమతి డాక్టర్ బి. పుష్పావతి, మాజీ ప్రిన్సిపల్ శ్రీ పి. కృష్ణ గౌడ్, శ్రీ గాడి సురేందర్, ఎన్నారై ప్రతినిధి మహిపాల్ రెడ్డి, చెస్ కోచ్‌లు కుమారి సంతోషిని, గీత, వైష్ణవి హాజరై విజేతలను అభినందించారు. అలాగే శ్రీ మోహన్ బాబు గారి కుటుంబ సభ్యులు, వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చిన్నారుల్లో మేధస్సు, క్రమశిక్షణ, ఏకాగ్రతను పెంపొందించడంలో చెస్ వంటి ఆటలు కీలక పాత్ర పోషిస్తాయని అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన నిర్వాహకులను విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షాతిరేకాలతో ప్రశంసించారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా పాలెం వెంకన్న ఆలయంలో ధనుర్మాస గోదాదేవి ప్రత్యేక పూజలు...



నాగర్‌కర్నూల్, **ఆకాంక్ష జనవరి 04:** బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన శ్రీ అల్మేరల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని గోదాదేవి అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజూ తెల్లవారు జామున 5 గంటల నుంచే తిరుప్పావై సేవా కాలం, పాశుర పఠనం, మహా మంగళారతి, ప్రత్యేక నైవేద్యాల సమర్పణ జరుగుతున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజ చార్యులు తెలిపారు.ఆదివారం పుష్యమి నక్షత్రం కావడంతో స్వామి వారికి, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గోదా అమ్మవారి కృపాకటాక్షలు పొందారు.ధనుర్మాస పూజలను నెలరోజుల పాటు నిర్వహించుకునేందుకు భక్తులు రూ.501 రుసుముతో గోత్రనామాలు నమోదు చేసుకోవాలని ఆలయ అర్చకులు సూచించారు. నమోదు చేసుకున్న భక్తుల పేరుతో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయానికి వచ్చే భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనం అందజేస్తామని తెలిపారు. ధనుర్మాసం భక్తులకు సువర్ణ అవకాశమని, ఈ పవిత్ర మాసంలో గోదా అమ్మవారి అనుగ్రహం పొందేందుకు భక్తులు విస్తృతంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జయంత్ కుమార్, శుక్ల, అరవిందు, చక్రపాణి, ఆలయ సిబ్బంది ఆర్.శివకుమార్, బాబయ్యతో పాటు స్థానిక భక్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర నిధుల కోసం పార్లమెంట్‌లో రాజీలేని పోరాటం..

### రూ.4,500 కోట్ల కేంద్ర నిధులతో పెద్దపల్లి అభివృద్ధి...

### సింగరేణి కార్మికుల పెన్షన్‌పై పార్లమెంట్‌లో గళం...

### రామగుండం ఎయిర్‌పోర్టు, ఈఎస్ఐ హాస్పిటల్‌కు కేంద్ర అనుమతుల కోసం ప్రయత్నాలు...

### ప్రజా హామీల అమలే లక్ష్యంగా కేంద్రంతో సమరం...

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ...




గోదావరిఖని,**ఆకాంక్ష జనవరి 04:** కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి రావలసిన నిధుల సాధన కోసం పార్లమెంట్ వేదికగా నిరంతర పోరాటం చేస్తున్నానని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టంగా ప్రకటించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలే లక్ష్యంగా గడిచిన రెండున్నరేళ్ల ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తోందని ఆయన తెలిపారు.ఆదివారం సాయంత్రం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ విస్తృతంగా మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనంతగా పెద్దపల్లి నియోజకవర్గంపై కేంద్ర ప్రభుత్వ దృష్టిని కేంద్రీకరించడంలో తాను విజయవంతమయ్యానని,ఫలితంగా సుమారు రూ.4,500 కోట్ల నిధులను కేంద్రం నుంచి మంజూరు చేయించగలిగామని వెల్లడించారు. ఈ నిధులు రోడ్లు, రైల్వే, విద్యుత్, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కీలకంగా ఉపయోగపడనున్నాయని అన్నారు.ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రవాణా వ్యవస్థ బలపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ఎంపీ, రోడ్డు మరియు రైల్వే మౌలిక సదుపాయాలతో పాటు విమానయానంపై కూడా దృష్టి సారించామని చెప్పారు. కన్నాల, కుందనపల్లి ఆర్ఓ బ్రిడ్జిలకు శాంక్షన్ రావడం వెనుక నిరంతర ప్రయత్నాలే కారణమని తెలిపారు. ఇవి పూర్తయితే పరిశ్రమలు, వాణిజ్యం, రవాణాకు గణనీయమైన ఊతం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.సింగరేణి కార్మికుల సమస్యలపై పార్లమెంట్‌లో పలుమార్లు గళం వినిపించామని, ముఖ్యంగా కార్మికుల సామాజిక భద్రత దృష్ట్యా కనీస పెన్షన్‌ను రూ.10 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశామని వంశీకృష్ణ చెప్పారు. కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. విమానయాన రంగంలో ప్రాంతీయ అసమానతలను ప్రస్తావించిన ఎంపీ, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఎనిమిది ఎయిర్‌పోర్టులు ఉండగా తెలంగాణలో రామగుండం ఎయిర్‌పోర్టు అవసరం అత్యంత కీలకమని చెప్పారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ అథారిటీ కోసం రూ.50 లక్షలు కేటాయించడం అభివృద్ధికి సంకేతమని అన్నారు. ఎయిర్‌పోర్టు ఏర్పాటైతే పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నరేగా స్కీమ్‌పై తమకు స్పష్టమైన అభ్యంతరాలు ఉన్నాయని, గ్రామీణ ఉపాధిని దెబ్బతీసే విధానాలను తాము వ్యతిరేకిస్తున్నామని ఎంపీ స్పష్టం చేశారు. అలాగే ఎన్టీపీసీలో 3ఇ800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ పనులకు అనుమతులు రావడం రాష్ట్ర విద్యుత్ అవసరాలకు ఊతమని పేర్కొన్నారు.వ్యవసాయ రంగంలో యూరియా కొరతపై ఆందోళన వ్యక్తం చేసిన ఎంపీ, కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాలతో సరైన దౌత్య సంబంధాలు కొనసాగించక పోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యూరియా సరఫరాను తక్షణమే మెరుగుపరచాలని పార్లమెంట్‌లో డిమాండ్ చేసినట్లు తెలిపారు.వైద్య సదుపాయాల అంశంలో రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి కోసం రూ.150 కోట్లతో టెండర్ కేటాయించినప్పటికీ స్థల సమస్య ఇంకా పరిష్కారం కాలేదని చెప్పారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం అవసరమని పేర్కొన్నారు. అలాగే సింగరేణిలో మారుపేర్ల సమస్య కారణంగా కార్మికుల పిల్లలు విద్య, ఉపాధి అవకాశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ అంశంపై ముఖ్యమంత్రితో చర్చించి త్వరిత పరిష్కారానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు.మొత్తంగా పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధే తన రాజకీయ లక్ష్యమని, కేంద్రఉరాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో నిధులు సాధించి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఎంపీ గడ్డం వంశీకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబర్ సలీం పాషా, మల్లికార్జున్, గుమ్మడి కుమారస్వామి, విజయ్, రాచకొండ కోటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విబిజీ రామ్‌జీ బిల్లును రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం...



నాగర్ కర్నూల్, **ఆకాంక్ష జనవరి 04:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే విబిజీ రామ్‌జీ బిల్లును రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ స్పష్టం చేశారు. వికలాంగుల హక్కులకు తిలోదకాలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అందుల అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలి 217వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పులిజాల బాలీశ్వర్ మాట్లాడుతూ, అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలి అని కొనియాడారు. ఆయన కనుగొన్న బ్రెయిలి లిపి ద్వారా నేడు ప్రపంచవ్యాప్తంగా అంధులకు చదువు, విజ్ఞానం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రపంచం మొత్తం బ్రెయిలి దినోత్సవాన్ని జరుపుకోవడం అంధుల సాధికారతకు నిదర్శనమని పేర్కొన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం దేశంలో సుమారు 550 మిలియన్ల మందికి కంటి చూపు సమస్యలు ఉన్నాయని తెలిపారు. మహిళల్లో 67 శాతం మందికి దృష్టి లోపం ఉండగా, వారిలో 40 శాతం మందికి తగిన వైద్యం అందడం లేదన్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 30 వేల మంది కొత్తగా దృష్టి లోపంతో బాధపడుతున్నారని వివరించారు. దేశంలో అంధత్వాన్ని 1.4 శాతం నుంచి 0.3 శాతానికి తగ్గించాలనే లక్ష్యంతో 1976లో కేంద్ర ప్రభుత్వం నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్‌నెస్‌ను ప్రారంభించిందని, 2017 నుంచి అన్ని రకాల దృష్టి లోపాలు కలిగిన వారి సంక్షమం కోసం నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్‌నెస్ అండ్ విజువల్ ఇంపెయిర్‌మెంట్‌ను అమలు చేస్తున్నారని చెప్పారు.ప్రతి 10 వేల మందికి ఒక కళ్లద్దాల దుకాణం అవసరం ఉండగా, ప్రస్తుతం 70 వేల మందికి ఒక దుకాణం మాత్రమే అందుబాటులో ఉండటం దురదృష్టకరమన్నారు. దేశంలో 18 ఏళ్ల లోపు పిల్లల్లో 41 శాతం, ఉద్యోగుల్లో 42 శాతం, డ్రైవర్లలో 42 శాతం, వృద్ధుల్లో 45 శాతం మందికి దృష్టి లోపాన్ని సరిచేయడానికి వైద్యం అవసరమని చెప్పారు. కంటిశుక్లం, వక్రీభవన లోపం, గ్లాకోమా వంటి కారణాలతో అంధత్వం వస్తోందని, వీటిని ముందుగానే గుర్తించి వైద్యం అందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కేంద్రాల్లో నాణ్యమైన సమగ్ర నేత్ర సంరక్షణ సేవలు అందించేందుకు మానవ వనరులు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కంటి సంరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, బ్రెయిలి లిపిని విస్తరించి ప్రభుత్వ సమాచారాన్ని బ్రెయిలి లిపిలో అందుబాటులోకి తేవాలని కోరారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు పెన్షన్ పెంపు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచినా అమలు చేయక పోవడం మోసపూరిత చర్య అని విమర్శించారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్రంలో చేయూత పెన్షన్లను రద్దు చేయడం అన్యాయమని అన్నారు. హామీలు అమలు చేయని ప్రభుత్వం అధికారంలో కొనసాగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. వికలాంగుల పెన్షన్ పెంపు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు మీసాల కురుమయ్య, రాజు, విష్ణు, ఎల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధికి కేంద్ర నిధులు కీలకం..

### ఉ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య..



పెద్దపల్లిటౌన్, **ఆకాంక్ష జనవరి 04:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతోనే దేశవ్యాప్తంగా గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతోందని బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షమ, అభివృద్ధి పథకాలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ పంచాయతీలను బలోపేతం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కేంద్రం ప్రవేశపెట్టిన పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందుతోందని, పీఎంఏవై ద్వారా అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల సాకారమవుతోందని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు వృద్ధులు, వితంతువులు,వికలాంగులకు పెన్షన్ పథకాలతో భరోసా కలిగిస్తోందన్నారు. అలాగే గ్రామీణ ఆస్తి హక్కుల నమోదు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే గ్రామీణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నట్లు చెప్పారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ మద్దతుతో గెలుపొందిన పెద్దపల్లి జిల్లా బొంపల్లి గ్రామ సర్పంచ్ ధాడి సంతోష్, నిమ్మనపల్లి గ్రామ సర్పంచ్ వెల్పుల రమేష్, బంధంపల్లి మాజీ సర్పంచ్ పురెల్ల రాజేశం, వెంకట్రావుపల్లి వార్డు సభ్యులు బడుగు శ్రీనివాస్, బీజేపీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి బాబు తదితరులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్యతో పాటు బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మల్క యశస్విని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామాల సమగ్ర అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, పంచాయతీ స్థాయిలో యువత క్రియాశీలక పాత్రపై ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సంక్షమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ ప్రజల కోసం కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మల్క యశస్వి సర్పంచ్‌లను గ్రామ సమస్యలు, యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలోని గ్రామాల అభివృద్ధికి, యువతకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## సమ్మక్కఉసారలమ్మ గద్దెల వరకు

# నూతన బీటీ రోడ్డు శంకుస్థాపన....

### పెద్దపల్లి జిల్లా హన్మంతునిపేటలో రూ.కోటితో అభివృద్ధి బాట...



పెద్దపల్లిటౌన్, **ఆకాంక్ష జనవరి 04:** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. సమ్మక్కఉసారలమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో గ్రామంలో సమ్మక్కఉసారలమ్మ గద్దెల వరకు రూ.కోటితో నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హన్మంతునిపేట ప్రాంతం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యత కలిగినదని, ప్రతి సంవత్సరం సమ్మక్కఉసారలమ్మ జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని తెలిపారు. వారి సౌకర్యార్థం రవాణా సమస్యలు తొలగించేలా నాణ్యమైన బీటీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, నిర్ణీత కాలంలో పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్ను ఎమ్మెల్యే విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు, సేవలు ఒకేచోట అందుబాటులోకి వస్తాయని, రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. రైతుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ఇటువంటి సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్, సంపత్ రావు, కుమార్ గౌడ్, రాజయ్య, శ్రీనివాస్, సంపత్, పెద్దపల్లి మార్కెట్ వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలకు తమ మద్దతు తెలిపారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి పనులు మరిన్ని చేపట్టాలని ప్రజలు ఎమ్మెల్యేను కోరారు.

## క్రీడలతోనే బంగారు భవిష్యత్తు

# క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం..

### పెద్దపల్లి జిల్లా ఖోఖో అసోసియేషన్...



పెద్దపల్లిటౌన్, **ఆకాంక్ష జనవరి 04:** పెద్దపల్లి మండలం నిమ్మనపల్లిలోని పల్లవి పాఠశాల ప్రాంగణంలో పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి సహకారంతో జిల్లా స్థాయి ఖోఖో ఎంపిక పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కృష్ణయ్య, జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి వేల్పుల కుమార్, పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్, ప్రిన్సిపల్ జరీనా ఖాన్ హాజరై క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి, ఒలంపిక్ పతాకాన్ని ఆవిష్కరించి, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, క్రీడా రంగంలోనూ ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఆ దిశగా నైపుణ్యం గల క్రీడాకారులు ముందుకు సాగాలని, తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రదర్శనతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు.కాగా వివిధ పాఠశాలల నుంచి 250 మంది సబ్ జూనియర్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు పాఠశాల యజమాన్యం భోజన వసతి కల్పించారు. పోటీలను న్యాయనిర్ణేతలు పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించడంతో క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. క్రీడా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు,క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను వీక్షంచి క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని మరింత పెంపొందిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖో ఖో ఇండియా ప్లేయర్ గెల్లు మధుకర్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, సంధ్య, భాస్కర్, పాఠశాల ఇంచార్జ్ శ్వేత, సరిత, ఉమాదేవి, అనిల్, శ్రీనివాస్, ఇమ్రాన్, అశోక్, తిరుపతి, సీనియర్ క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటను కాల్చకండి వ్యవసాయ అధికారి శ్రీమతి అలివేణి...

పెద్దపల్లిటౌన్,**ఆకాంక్ష జనవరి 04:** పెద్దపల్లి జిల్లా పంట చేలలు కాల్చడం వలన నేలకు మరియు పర్యావరణానికి తీవ్ర దుష్ప్రభావాలు ఉంటాయని పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి కాంతాలఅలివేణి తెలిపారు.పంట అవశేషాల దహనం వలన భూసారం తగ్గుతుంది భూమిలో ఉండేటువంటి అన్ని రకాల సూక్ష్మక్రిములు, వానపాములు లాంటి రైతు నేస్తం అయినటువంటి జీవులు దహించబడతాయి దీనివలన పంటలకు మేలు చేసేటటువంటి సూక్ష్మజీవులు చనిపోతాయి మరియు భూమిలో ఉండే పోషకాలు నిరుపయోగంగా మారుతాయి. పర్యావరణం దెబ్బతింటుంది. పంట అవశేషాలకు నిప్పు పెట్టినప్పుడు చాలా రకాలుగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది విద్యుత్తు సరఫరా జరిగే లైన్లో కింద పంట అవశేషాలను కాలబెట్టడం వల్ల ఎన్నో రకాల ప్రమాదాలు గతంలో జరిగి ఉన్నాయి. సారవంతమైన మృత్తిక ఏర్పడాలంటే ఎన్నో వేల సంవత్సరాల సమయం పడుతుంది. అలాంటి నేలను రైతు సోదరులు కేవలం పంటల అవశేషాలను కాల్చడం వల్ల వెంటనే మృత్తిక క్రమక్షయం జరుగుతుంది. ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడం వలన వేసిన పంట ఎదుగుదల మీద ప్రభావం చూపెడుతుంది.రైతు సోదరులు పంట అవశేషాలను కాల్చకుండా పంటను కలియ దున్నడం వలన మరియు వేస్ట్ డీకంపోజర్ లాంటివి వినియోగించి కలియదున్నినప్పుడు తొందరగా పంట అవశేషాలు కుళ్ళిపోయి తర్వాత పంటకి కావలసినటువంటి పోషకాలు అన్ని అందుతాయి దీని వలన రసాయనిక ఎరువుల వినియోగం చాలావరకు తగ్గించుకోవచ్చు. మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి శ్రీమతి అలివేణి తెలిపారు.

# మీ సమస్య మా బాధ్యత...

## ప్రజలతో - ప్రజల కోసం అను కార్యక్రమాన్ని చేపట్టిన భారత రాష్ట్ర సమితి పార్టీ...




హైదరాబాద్, **ఆకాంక్ష జనవరి 04:** మీ సమస్య - మా బాధ్యత అనీ నిదానం తో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజలతో - ప్రజల కోసం అను కార్యక్రమాన్ని చేపట్టినది. భారత రాష్ట్ర సమితి పార్టీ గ్రేటర్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని 127 మణికొండ మరియు 128 నెక్నంపూర్ ద్వంద డివిజన్ల స్థానిక పార్టీ శ్రేణులుఈ కార్యక్రం లో పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆదివారం రోజున చింతచెట్టు బట్టర్ ఫ్లైసర్కిల్ పరిసర ప్రాంతాలలో నివసించే స్థానిక ప్రజలతో మాటా ముచ్చట గావించిన సందర్భముగా స్థానికులు తెలియ పరిచిన ముఖ్య సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు వారు తెలిపారు. 1. ప్రధానముగా దోమల బెడద తీవ్రముగా ఉన్నదని ముక్త కంఠంతో ఏకరువు పెట్టినారు. 2. ఆపై ఆనందా హోమ్స్ వారి వాహనాలు రాత్రి పగలూ తేడా లేకుండా చేస్తూన్న రాక పోకల కారణముగా ప్రధాన రహదారి దెబ్బతినడం మరియు దుమ్ము ధూళి ద్వారా వాయువ్య కలుషితం కావడం మూలాన స్థానికులు అనారోగ్యం పాలవు తున్నారని తెలియ జేసినారు. 3. కుక్కల బెడద తీవ్రముగా ఉన్నదని స్థానికులు మొర పెట్టుకొన్నారు. 4. రహదారి ప్రక్కన మేడ్ప్లస్ వారి ఆధ్వర్యములో గుర్తింపు పొందిన డాక్టర్ లు, టెక్నిషియన్స్ లేని హెల్త్ క్యాంప్ నిర్వహిస్తూ మందులు అమ్ముతున్నారని, రక్త పోటు మరియు మధుమేహ రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారని పిర్యాదు చేయడం జరిగినది. పైన పేర్కొన్న పిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కార దిశగా, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతూ కార్యక్రమంలో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, జైరామ్, శ్రీధర్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, దేవి ప్రియ, వెంకట రామ్, బాబు రావు తది తరులు పాల్గొన్నారు.


# ప్రశాంతినగర్‌లో గాలిపటం ప్రమాదం...

## కరెంట్ షాక్‌తో బాలుడికి తీవ్ర గాయాలు...

హైదరాబాద్,**ఆకాంక్ష జనవరి 04:** హైదరాబాద్ జిల్లా మీర్పేట్ పరిధిలోని ప్రశాంతినగర్‌లో ఆదివారం సాయంత్రం హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. హైటెన్షన్ విద్యుత్ వైర్‌కు చిక్కుకున్న గాలిపటాన్ని తీసేందుకు ప్రయత్నించిన పదిహేనేళ్ల బాలుడు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం, గాలిపటం వైర్‌కు చిక్కుకోవడంతో బాలుడు కర్ర సహాయంతో దాన్ని విడదీయాలని ప్రయత్నించగా ఒక్కసారిగా కరెంట్ షాక్ తగిలింది. దీంతో అతడు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే బాలుడిని సమీప ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం బాలుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉండగా, వైద్యులు అతని ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనతో ప్రశాంతినగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. గాలిపటాలు ఎగరవేసే సమయంలో హైటెన్షన్ విద్యుత్ లైన్లకు దూరంగా ఉండాలని, పిల్లలు ప్రమాదకర ప్రయత్నాలు చేయకుండా తల్లిదండ్రులు, పెద్దలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

## చంద్రాయణగుట్టలో డ్రంక్ అండ్ డ్రైవ్

# తనిఖీల్లో పాముతో హంగామా...




హైదరాబాద్, **ఆకాంక్ష జనవరి 04:** హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా ఊహించని సంఘటన చోటుచేసుకుంది. చంద్రాయణగుట్ట చౌరస్తా వద్ద ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మద్యం మత్తులో వాహనం నడుపుతున్న ఓ ఆటో డ్రైవర్‌ను పోలీసులు ఆపారు. పరీక్షలు నిర్వహించేందుకు ప్రయత్నించగా, ఆ ఆటో డ్రైవర్ ఒక్కసారిగా ఆటోలో నుంచి పామును బయటకు తీసి హడావుడి సృష్టించాడు. పామును చూపిస్తూ పోలీసులను బెదిరించడంతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనతో ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమై, ప్రజలను దూరంగా ఉంచుతూ పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. కొంతసేపు చౌరస్తాలో ట్రాఫిక్ నిలిచిపోయి, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు అదనపు సిబ్బందిని రప్పించి ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పామును సురక్షితంగా పక్కకు తరలించిన అనంతరం పరిస్థితి సద్దుమణిగింది. మద్యం సేవించి వాహనం నడిపినందుకు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# బ్రహ్మానందం సీన్' లాంటి దొంగబాబాలు..

## హనుమకొండలో గురు శిష్యుల కథ...!

## రూ.55.55 లక్షలు గల్లంతు...



హనుమకొండ, **ఆకాంక్ష జనవరి 04:** తమిళసినిమాల బ్రహ్మానందం సీన్‌లను నిజ జీవితంలో మళ్లీ రిపీట్ చేసిన రెండు దొంగబాబాల దృశ్యం హనుమకొండలో జరిగిపోయింది. ఉనికిచెర్ల శివారులో ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ దొంగబాబాలు తమను "దివ్యశక్తి కలిగిన రహస్య పూజా గురు శిష్యులు పరిచయం చేసుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం, బాధితుడు ఒక వ్యక్తి తన దగ్గరున్న డబ్బులను ఈ పూజలో పెట్టితే మూడు రెట్లు అవుతాయని నమ్మి, అత్యంత నమ్మకంగా వారి వద్ద పెట్టాడు. దొంగబాబాలు ఈ అవకాశాన్ని ఉపయోగించి రూ. 55.55 లక్షల మొత్తాన్ని కొట్టేశారు. ఈ ఘటనలో, బాధితుడు కొంతమంది వ్యక్తులపై నమ్మకం పెట్టి పెద్ద మొత్తంలో నగదు ఇచ్చాడు, కానీ తాము చేసిన దోపిడీ తర్వాత దొంగబాబాలు తక్షణమే గల్లంతయ్యారు. స్థానికులు ఈ దొంగబాబాల ప్రవర్తనను చూసి షాక్ అయ్యారు. ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనపై కేసు నమోదు చేసి దొంగలను గుర్తించడానికి సర్వేలు ప్రారంభించారు. పోలీసులు ప్రజలకు అప్రమత్తత సూచిస్తూ, ఎవరైనా ఇలాంటి "పూజా ద్వారా సంపద పెరుగుతుందని" చెప్పే వ్యక్తులను నమ్మకోరగా చూడమని హెచ్చరించారు. హనుమకొండలో ఈ సంఘటన, సినిమాల మాధ్యమంలో కనిపించే సీన్‌లు నిజ జీవితంలో కూడా "రిపీట్ అవుతాయని" ఆశ్చర్యకరంగా చూపించిందని స్థానికులు వ్యాఖ్యానించారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం....

## గోదావరిఖనిలో యోగా శిక్షణ ట్రైనర్ ఎం జ్యోతి...

గోదావరిఖని**ఆకాంక్ష జనవరి 04:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని కళ్యాణ్ నగర్ ఏరియాలోని విశ్వబ్రాహ్మణ బ్యాంకెట్ హాల్లో జరుగుతున్న యోగా శిక్షణ కేంద్రాన్ని పలువురు వినియోగించుకోవాలని ట్రైనర్ ఎం జ్యోతి కోరారు యోగా వల్ల ప్రబలుతున్న వ్యాధులతో పాటు అనారోగ్య భారిన నుండి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రతి ఒక్కరు యోగా శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం జ్యోతి సూచించారు. యోగ అనేది ప్రతి ప్రతి వ్యక్తి వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఈ రోజుల్లో అనేక వ్యాధులు తబలుతున్నాయని దానివల్ల ఆరోగ్యం క్షినిస్తుందని యోగాతో సంపూర్ణ ఆరోగ్యం వ్యాధులను రాకుండా నియంతచుకోవచ్చని ఆమె కోరారు. యోగ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ యోగాను ఉపయోగించుకోవాలని వారు ఈ కింది నెంబర్ కి తెలపాలని ఆమె కోరారు. సెల్ : 9059799322 కు సంప్రదించాలని ఆమెయం కోరారు యోగ అనేది ఒక్కసారి అలవర్చుకుంటే ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతులవుతారు అని జ్యోతి సూచించారు...



# రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేసే వరకు దేశ వ్యాప్తంగా పోరాడుతాం..

బీసీలకు జనాభా దామాషా ప్రకారం

రిజర్వేషన్లు కల్పించాల్సిందే...

చట్ట సభలలో బీసీల వాటా బీసీలకు

దక్కే వరకు బిసిలు పోరు ఆగదు..

మహిళా బిల్లులు లో బీసీ మహిళలకు

సబ్ కోట ఉండాల్సిందే..

కాకినాడలో జరిగిన బీసీ సమావేశంలో

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు

జాజుల శ్రీనివాస్ గౌడ్...




హైదరాబాద్, **ఆకాంక్ష జనవరి 04:**

;దేశంలో సామాజిక రిజర్వేషన్లపై ప్రస్తుతం అమలులో ఉన్న 50% పరిమితిని తక్షణమే రద్దుచేసి జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కాకినాడ పట్టణ కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పంపన రామకృష్ణ ఆధ్వర్యంలో ముందుగా దూరంగి నుండి బి హబ్ కన్వెన్షన్ హాల్ వరకు మోటార్ సైకిల్ ద్వారా భారీ ర్యాలీ తీశారు మార్గ మధ్యన జ్యోతిబాపూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బీ హబ్ కన్వెన్షన్ హాల్లో బీసీ సంక్షేమ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం గత మూడు దశాబ్దాలుగా చేసిన పోరాట ఫలితంగా దేశవ్యాప్తంగా సమగ్ర కులగనన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, కులగనన ఆధారంగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో రిజర్వేషన్ పెంచాలని వారు డిమాండ్ చేశారు అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10% రిజర్వేషన్లు కల్పించినప్పుడు 50% రిజర్వేషన్లు పరిమితి దాటిపోయిందని, బీసీ రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్ చేసినప్పుడు మాత్రమే 50% పరిమితిని ముందుకు తీసుకురావడం ఎంతవరకు సమంజసం వారు ప్రశ్నించారు మహిళా బిల్లు లో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తుల నియమకాలలో బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తక్షణమే సమగ్ర కులగన చేపట్టడానికి డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి, సమగ్రమైన కులగనన చేపట్టి ఎన్నికల హామీ ప్రకారం బీసీ రిజర్వేషన్ 34% శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా బీసీ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒత్తిడి పెంచి కేంద్రంలో బీసీల తరపున చక్రం తిప్పాలని వారు సూచించారు కాకినాడ జిల్లాకు మల్లాడి సత్య లింగాల నాయకర్, గుంటూరులోని పలనాడు జిల్లా కు ప్రగాఢ కోటయ్య జిల్లాగా, రాష్ట్రంలోని ప్రధాన విమానాశ్రయం కి గౌత లచ్చన్న పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు .హక్కుల కోసం రాజకీయ పార్టీల కు అతీతంగా బీసీలంతా కలిసికట్టుగా పోరాడాలని పోరాడితేనే విద్యా ఉద్యోగం రాజకీయ రంగాల్లో బీసీలకు జనాభా దామరస్ ప్రకారం వాటా దక్కుతుందని వారు తెలిపారు గల్లి నుండి ఢిల్లీ వరకు అనేక పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించామని బీసీలకు తిమంగా రాజ్యాధికారం సాధించడం లక్ష్యంగా ముందుకు సావుగాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కేశన శంకర్రావు పిలుపునిచ్చారు ఈ సమావేశానికి రాష్ట్ర అధికార ప్రతినిధి పంపని రామకృష్ణ ఆధ్వర్యంలో గుత్తుల రమణ పర్యవేక్షణలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంసాని శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ నాయకులు యనమల కృష్ణుడు, శ్రీనివాస్ రాజు, భవాని, నాగేశ్వరరావు, కృష్ణ, సూర్యచందర్, రాజేశ్వరరావు, నారాయణ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, జాతీయ నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, శిరీష, రాము, పెద్దరాజు, తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి గాలి తీసేసిన చంద్రబాబు సర్కార్...

## అసెంబ్లీ సాక్షిగా చెప్పిన అబద్ధాలపై ఆగ్రహం..!



హైదరాబాద్, **ఆకాంక్ష జనవరి 04:** అసెంబ్లీ సాక్షిగా అబద్ధాలను గొప్పగా వల్లెవేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఏపీలోని చంద్రబాబు సర్కార్ గట్టి షాక్ ఇచ్చింది. చంద్రబాబు మీద ఒత్తిడి తీసుకొచ్చి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆపించానని.. ఇదీ తన చరిత్ర అంటూ చెప్పుకున్న గొప్పలను ఖండించింది. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమని పేర్కొంది. జగన్ హయాంలో అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు పనులు చేపట్టారని ఏపీ ప్రభుత్వం తెలిపింది. రాయలసీమకు రోజుకు 3 టీఎంసీలు అంటూ ప్రకటనతో జగన్ ప్రభుత్వం ఈ పనులు చేపట్టిందని.. జగన్ ప్రచారంతో లిఫ్ట్ పనులపై అప్పటి తెలంగాణ ప్రభుత్వం కోర్టులో కేసు వేసిందని పేర్కొంది. కేంద్రం, ఎన్‌జీటీతో పాటు పలుచోట్ల ఫిర్యాదు చేసిందని చెప్పింది. తెలంగాణ ఫిర్యాదులను విచారించి.. అనుమతులు లేనందున పనులు నిలిపివేయాలని 2020లోనే ఎన్‌జీటీ, కేంద్రం ఆదేశాలిచ్చిందని వివరించింది. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే కేంద్రం పనులు నిలిపివేయించిందని స్పష్టం చేసింది. చంద్రబాబు కేంద్రంగా తెలంగాణలో అధికార పార్టీ రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుందని ఏపీ ప్రభుత్వం ఆరోపించింది. ఏపీ నీటి హక్కులు, సీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో రాజీ ఉండబోదని స్పష్టం చేసింది. రాయలసీమ లిఫ్ట్ ప్రారంభించిన విధానం, అనుమతులు, పనుల నిలిపివేతపై ఆధారాలతో సహా వాస్తవాలు బయటపెడతామని ఏపీ ప్రభుత్వం తేల్చిచెప్పింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రెస్‌మీట్ పెట్టి విడుదల చేస్తారని స్పష్టం చేసింది.

### అసలేమైందంటే..

తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాలపై శనివారం నిర్వహించిన స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌ను విమర్శిస్తూ గొప్పలు చెప్పుకున్నారు. వైఎస్ జగన్‌కు పంచభక్ష పరమాన్నాలు పెట్టి.. కేసీఆర్ భుజం తట్టి ప్రోత్సహిస్తే.. నేను చంద్రబాబుపై ఒత్తిడి తీసుకొచ్చి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపించా.. ఇదీ నా చరిత్ర అని రేవంత్ రెడ్డి తెలిపారు.' రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆపితేనే మేం ఏదైనా విషయాలపై చర్చకు వస్తామని చంద్రబాబుకు సూటిగా చెప్పా. నా మాట మీద గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపించారు. ఆ పనులు ఆగాయో.. లేదో తేల్చేందుకు నిజనిర్ధారణ కమిటీని పంపించండి. కూనంనేని సాంబశివరావు, అక్బరుద్దీన్ ఒవైసీ, బీజేపీ మహేశ్వర్ రెడ్డితో ఆ కమిటీని వేయండి. కావాలంటే గతంలో సాగునీటిపారుదల శాఖ మంత్రులుగా పనిచేసిన కేసీఆర్, హరీశ్‌రావు ఇద్దరిలో ఒకరిని దీనికి చైర్మన్‌గా నియమించి విచారణకు పంపించండి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి అయిన తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆగాయో లేదో తేల్చుకోండి ' అంటూ అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి అబద్ధాలను కూడా చాలా గొప్పగా చెప్పుకున్నారు. కానీ వెంటనే చంద్రబాబు సర్కార్ రేవంత్ గాలి తీసేసింది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు పూర్తిగా అసంబద్ధమని తేల్చిచెప్పింది.

# రేవంత్ వ్యాఖ్యలపై రాజకీయ ప్రకంపనలు...

రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పై వైసీపీ

చేతికి సరికొత్త అస్త్రం..

కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు

మాట్లాడతా: ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు..

జగన్ వల్లే రాయలసీమ 'లిఫ్ట్' నిలిచిపోయింది

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత..

రాయలసీమకు చంద్రబాబు మరణశాసనం

వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ

గడికోట శ్రీకాంత్ రెడ్డి...

భావితరాలకూ చంద్రబాబు తీరని ద్రోహం

కర్నూలు జిల్లా వైయస్సార్సీపీ

అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి..

అమరావతి,**ఆకాంక్ష జనవరి 04:** రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్నారు. ప్రస్తుతం ఏపీ - తెలంగాణ మధ్య జల వివాదం కొనసాగుతూనే ఉంది. బనకచర్లతో అనేక మలుపులు తిరుగుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. తాజాగా అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కృష్ణా, గోదావరి జలాలపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోత్తల పథకానికి 90 టీఎంసీలు రావాల్సిందేనంటూ తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అలా కుదరకపోతే జూరాల నుంచి నేరుగా నీటిని తరలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. ఇదే సమయంలో బనకచర్లను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం కూడా చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ పై ముఖ్యమంత్రి రేవంత్ చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై అన్ని విషయాలు మాట్లాడతానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విదేశీ పర్యటన ముగియడంతో ఆయన ఆదివారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు పై తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. తెలంగాణ అసెంబ్లీలో ఏం జరిగిందో తనకు తెలుసని, కృష్ణా జలాల వివాదంపై త్వరలోనే మాట్లాడతానని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా ఈ అంశంపై ఏపీలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలైంది.

### జగన్ వల్లే రాయలసీమ 'లిఫ్ట్' నిలిచిపోయింది....

మంత్రి సవిత రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడానికి ప్రధాన కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. జగన్ చేసిన తప్పిదాలను తన సొంత మీడియా ద్వారా కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబును బూచిగా చూపి రాజకీయ ఉనికి చాటుకోవడం తెలంగాణ రాష్ట్ర అధికార, విపక్షాలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. 2020లో ఎటువంటి అనుమతులు లేకుండా రాయలసీమ ఎత్తిపోతల పథక నిర్మాణం చేపడుతున్నామని జగన్ ప్రభుత్వం అట్టాహాసంగా ప్రకటించిందన్నారు. ఈ ప్రకటనపై ఆనాటి తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేయడంతో, కేంద్రంతో పాటు ఎన్జీటీ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్నాయన్నారు. జగన్ రెడ్డి చేసిన తప్పు చేసి కప్పిపెట్టి తమ ప్రభుత్వంపై బురద జల్లడం సరికాదన్నారు. విషపు రాతలు మానుకోకుంటే, జగన్ కు ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాయలసీమ ద్రోహి జగన్ అని, తన రాజకీయ ఉనికి చాటుకోవడం కోసం డ్రామాలు ఆడడం ఆయనకు అలవాటేనని మంత్రి సవిత విమర్శించారు. ఏపీ నీటి హక్కులు, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో రాజీ ప్రసక్తే లేదని మంత్రి సవిత తేల్చిచెప్పారు. రాయలసీమకు మొదటిసారిగా నీళ్లు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు.

### రాయలసీమకు చంద్రబాబు మరణశాసనం...

వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయడం ద్వారా సీఎం చంద్రబాబు రాయలసీమకు మరణశాసనం రాస్తున్నారని వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలతో చంద్రబాబు ద్రోహం బయటపడిందని ఆయన తేల్చి చెప్పారు. ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ కేవలం స్వప్రయోజనాల కోసమే రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ కి చంద్రబాబు మంగళం పాడారని మండిపడ్డారు. శాసనసభ సాక్షిగా తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలే ఇందుకు నిదర్శనమని తేల్చిచెప్పారు. చంద్రబాబు తప్పుకి నిష్కృతి లేదని ధ్వజమెత్తారు. కేవలం స్వప్రయోజనాల కోసమే పర్యావరణ అనుమతులు లేవన్న సాకుతో చంద్బాబే రాయ్లీసమ లిఫ్ట ఇరిగేష్న్ స్కీమ్ నిలిపివేశాడని స్పష్టం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ ఏపీకి నీటిగండమేనన్న శ్రీకాంత్ రెడ్డి, ఏపీ ప్రజల ప్రయోజనాలను కాపాడ్డంలో విఫలమయ్యారని తేల్చి చెప్పారు. తక్షణమే రాయలసీమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఆయన రాయలసీమను ఎడారిగా మార్చే కుట్రకు పాల్పడవద్దని హెచ్చరించారు.

### భావితరాలకూ చంద్రబాబు తీరని ద్రోహం...

ఎస్వీ మోహన్ రెడ్డి కేవలం తన స్వప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు తెలంగాణ సీఎంతో కుమ్మక్కై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులను నిలిపివేశారని కర్నూలు వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి మండిపడ్డారు. శాసనసభ సాక్షిగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు ద్రోహాన్ని బయటపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులు నిలిపివేయడం ద్వారా చంద్రబాబు రాయలసీమ ప్రజల భవిష్యత్తున తాకట్టు పెట్టడంతో పాటు, భావితరాలకు తీరని ద్రోహం చేశారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలో కీలకంగా ఉన్నా కూడా చంద్రబాబు రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక గ్రాంట్ల గురించి ఊసెత్తడం లేదన్న ఆయన రాయలసీమ మంత్రులుకూ ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాలు పట్టవా అని నిలదీశారు. జరుగుతున్న అన్యాయంపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. తక్షణమే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభించాలన్న ఆయన లేనిపక్షంలో ప్రజల తరపున వైయస్సార్సీపీ పోరాటం చేస్తుందని తేల్చి చెప్పారు.

### ఏ స్వార్ధ ప్రయోజనాల కోసం ఆపారో చెప్పాలి...

మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఏ స్వార్ధ ప్రయోజనాల కోసం రాయలసీమ ఎత్తిపోతలను ఆపారో చంద్రబాబు చెప్పాలని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు. ఏ వ్యక్తిగత ప్రయోజనాలు ఆశించి రాయలసీమ ప్రజల భవిష్యత్తును పణంగా పెట్టారో స్పష్టం చేయాలని కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఓ వీడియో విడుదల చేశారు. కేసుల గురించి కాకుండా రేవంత్‌రెడ్డితో చంద్రబాబు కుమ్మక్కు కావాల్సిన అవసరం ఏం వచ్చిందని ఆయన ప్రశ్నించారు. రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేసేలా ఆ ప్రాంత మంత్రులు, కూటమి ఎమ్మెల్యేలు సిఎం చంద్రబాబుకు అల్టిమేటం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టును తక్షణమే ప్రారంభించి పూర్తి చేయని పక్షంలో వారిని ప్రజల్లో తిరగనివ్వమని ఆయన హెచ్చరించారు. రాయలసీమకు నష్టం జరిగే ఏ చర్యలను తాము సహించమని, ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తే తెలుగుదేశం పార్టీనే లేకుండా చేస్తామని అన్నారు. రాయలసీమ బిడ్డను అని చెప్పుకునే చంద్రబాబు ఆఖరి ముసుగు కూడా తొలగిపోయిందని శైలజానాథ్ వ్యాఖ్యానించారు. కావాలంటే నిజ నిర్ధారణ కమిటీ వేసుకోవాలని ధైర్యంగా రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు చూస్తే చంద్రబాబు తీరుపై అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు.

# ఐపీఎల్‌లోకి రీఎంట్రీ.. సర్ఫరాజ్ ఖాన్ ఎమోషనల్ పోస్ట్




ఐపీఎల్ మినీ వేలం జరిగింది. ఈ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో భారత బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ చేరారు. దేశవాళీ క్రికెట్‌లో సర్ఫరాజ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న నేపథ్యంలో, ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై జట్టు అతడిని రూ. 75 లక్షల కనీస ధరకు సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో సర్ఫరాజ్ ఇన్‌స్టాలో ఓ ఎమోషనల్ పెస్ట్ షేర్ చేశాడు. అబుదాబీ వేదికగా నిన్న(మంగళవారం) ఐపీఎల 2026) మినీ వేలం జరిగింది. ఈ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో భారత బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ చేరారు. దేశవాళీ క్రికెట్‌లో సర్ఫరాజ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న నేపథ్యంలో, ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై జట్టు అతడిని రూ. 75 లక్షల కనీస ధరకు సొంతం చేసుకుంది. మంగళవారం వేలానికి కొన్ని గంటల ముందు సర్ఫరాజ్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లో కేవలం 22 బంతుల్లోనే 73 పరుగులు చేశాడు. ఇక వేలంలో తొలి రౌండ్‌లో అమ్ముడుపోకపోయినప్పటికీ, చివరికి సీఎస్‌కే అతడిని కొనుగోలు చేసింది. ఆ జట్టు వేలంలో ఆరో ఆటగాడిగా సర్ఫరాజ్‌ను తీసుకుంది. దాదాపు రెండేళ్ల తర్వాత తిరిగి ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇవ్వనుండటంతో సర్ఫరాజ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ చేశారు.'నాకు కొత్త జీవితాన్ని ఇచ్చినందుకు సీఎస్‌కేకు చాలా చాలా ధన్యవాదాలు' అని సర్ఫరాజ్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక వీడియోకు క్యాప్షన్ ఇచ్చాడు. ఐపీఎల్ 2026 వేలంలో చెన్నై సూపర్ కింగ్స్‌కు రూ. 75 లక్షలకు అమ్ముడుపోయిన తర్వాత సర్ఫరాజ్ ఖాన్ పెట్టిన ఈ భావోద్వేగభరితమైన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ నెట్టింట వైరల్ గా మారింది. సర్ఫరాజ్ ఖాన్ చివరిసారిగా 2023లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఐపీఎల్‌లో ఆడాడు. ఇప్పటి వరకు ఈ ఏడాది సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆరు ఇన్నింగ్స్‌లలో 64.00 సగటుతో మరియు 182.85 స్ట్రైక్-రేట్‌తో 256 పరుగులు సాధించాడు.

# స్టార్ బౌలర్ ఎంట్రీ.. నాలుగో టీ20 భారత తుది జట్టు ఇదే!




సౌతాఫ్రికాతో నాలుగో టీ20లో తలపడేందుకు టీమిండియా సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను 3-1 తేడాతో సొంతం చేసుకోవాలని భారత్ పట్టుదలతో ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో రానున్నాడని సమాచారం. ఇంటర్నెట్ డెస్క్: ఐదు టీ20 మ్యాచుల సిరీస్‌లో భాగంగా ఇవాళ(బుధవారం) భారత్, దక్షిణాఫ్రికా మధ్య నాలుగో టీ2020) జరగనుంది. లక్నోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా క్రికెట్ స్టేడియంలో మరికొన్ని గంటల్లో మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే రెండు మ్యాచులు గెలిచిన భారత్.. ఈ మ్యాచ్‌లో కూడా గెలిచి సిరీస్‌ను 3-1 తేడాతో సొంతం చేసుకోవాలని పట్టుదలతో ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో ఉంటాడా లేదా అనేదానిపై ఇంకా స్పష్టత రాలేదు. అలానే సంజూ శాంసన్ కు మళ్లీ నిరాశే ఎదురయ్యేలా కనిపిస్తుంది. మూడో టీ20కు ముందు జస్ప్రీత్ బుమ్రా స్నేహితుడు ఒకరు ఆస్పత్రి పాలయ్యాడు. దీంతో వెంటనే బుమ్రా ముంబైకి వెళ్లాడు. దీంతో మూడో టీ20కి అతడు దూరమయ్యాడు. అతడి స్థానంలో హర్షిత్ రాణా బరిలో దిగాడు. ఇక ఇవాళ జరిగే నాలుగో టీ20కు బుమ్రా అందుబాటులో ఉండవచ్చని శివం దూబే ప్రెస్ కాన్ఫరెన్స్‌లో వెల్లడించాడు. అయితే టీమ్ మెనెజ్‌మెంట్ నుంచి మాత్రం ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. బుమ్రా వస్తే హర్షిత్ కు తుది జట్టులో స్థానం లభించదు. ఒకవేళ బుమ్రా ఆడకపోతే హర్షిత్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో కొనసాగించనున్నారు. మూడో వన్డేలో బుమ్రా స్థానంలో వచ్చిన హర్షిత్(%ఝతీంష్ట్రఱ ఝఖు%) చక్కగా రాణించాడు. క్వింటన్ డి కాక్, డెవాల్డ్ బ్రెవిస్ వంటి కీలక వికెట్లు తీసి.. దక్షిణాఫ్రికా ఓటమిలో కీలక పాత్ర పోషించాడు. భారత్ ఎటువంటి ప్రయోగాలు చేయకుండా గత మ్యాచ్ ఆడినే జట్టునే లక్నోలోనూ కొనసాగించనుంది. లక్నో వంటి పరిస్థితుల్లో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి జోడీ మరోసారి కీలకంగా మారనున్నారు. మరోవైపు సంజూ శాంసన్ ఈ మ్యాచ్‌కూ బెంచ్‌కే పరిమితమయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. ప్రొటీస్ జట్టులో మరోసారి మార్పులు చోటు చేసుకునే ఛాన్స్ ఉంది. అయితే ఆ మార్పులు ఎలాంటివి అనేది మాత్రం బయటకు రాలేదు. డేవిడ్ మిల్లర్ తిరిగి జట్టులోకి రానున్నాడన సమాచారం.అయితే నాలుగో టీ20 మ్యాచ్ జరిగే లక్నో లో సాయంత్రం వాతావరణం చల్లగా, పొగమంచుతో కూడి ఉండే అవకాశం ఉంది. మ్యాచ్ ప్రారంభంలోనే మంచు ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ వేదికపై ఇటీవల జరిగిన టీ20 మ్యాచ్‌లలో సాధారణ స్కోర్లు నమోదయ్యాయి. పేసర్లకు బంతి ప్రారంభంలో కొంత సహకరించినప్పటికీ, స్పిన్నర్లకు మాత్రం పెద్దగా మద్దతు లభించలేదు. తుది జట్లు(అంచనా) దక్షిణాఫ్రికా: క్వింటన్ డి కాక్, ఐడెన్ మార్‌క్రమ్(కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, డెవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, డోనోవన్ ఫెరీరా, జార్జ్ లిండే, మార్కో జాన్సెన్, కార్బిన్ బాష్, ఎన్రిక్ నోర్జే, ఓట్నీల్ బార్ట్‌మాన్ భారత్: అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, హర్షిత్ రాణా/వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తిద

# ఐపీఎల్2026లోకి ఎంపీ కొడుకు.. ధర ఎంతంటే..



ఐపీఎల్2026 మినీ వేలం పలువురు ప్లేయర్లకు కాసుల పంట పండించింది. ఈ వేలంతో ఓ ఎంపీ కొడుకు ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ వేలంలో భారత అన్‌క్యాప్డ్ ప్లేయర్ల కోసం కూడా కోల్‌కతా జట్టు తమ పర్స్‌లో ఉన్న మొత్తాన్ని వెచ్చింది. ఆ జట్టు కొనుగోలు చేసిన మొత్తం 13 మంది ఆటగాళ్లలో స్వతంత్ర ఎంపీ రాజేష్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్ కుమారుడు సార్థక్ రంజన్ కూడా ఉన్నాడు. అబుదాబి వేదికగా జరిగిన ఐపీఎలమినీ వేలంలో అందరినీ ఆశ్చర్యానికి గురి చేసే కొన్ని సంఘటనలు జరిగాయి. ముఖ్యంగా కోల్‌కతా నైట్‌రైడర్స్ భారీ బిడ్డింగ్స్‌తో ఆశ్చర్యపరిచింది. రూ. 64.30 కోట్ల భారీ పర్సుతో వేలంలోకి దిగిన కేకేఆర్.. మొత్తం 13 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసింది. అలానే చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఇద్దరు అన్ క్యాప్డ్ ప్లేయర్లను చెరో రూ.14 కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. మొత్తంగా ఐపీఎల్2026 మినీ వేలం పలువురు ప్లేయర్లకు కాసుల పంట పండించింది. ఈ వేలంతో ఓ ఎంపీ కొడుకు ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. మరి.. అతడు ఎవరు, ఎంత ధర పలికాడు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.. ఐపీఎల్ 2026 మినీ వేలంలో కేకేఆర్ ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్ ఏకంగా రూ. 25.20 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసి సంచలనం సృష్టించింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడుపోయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ రికార్డు సృష్టించాడు. అదేవిధంగా భారత అన్‌క్యాప్డ్ ప్లేయర్ల కోసం కూడా కోల్‌కతా జట్టు తమ పర్స్‌లో ఉన్న మొత్తాన్ని వెచ్చింది. ఆ జట్టు కొనుగోలు చేసిన మొత్తం 13 మంది ఆటగాళ్లలో స్వతంత్ర ఎంపీ రాజేష్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్ కుమారుడు సార్థక్ రంజన్ కూడా ఉన్నాడు. 29 ఏళ్ల సార్థక్ ను రూ. 30 లక్షల కనీస ధరకు కోల్‌కతా కొనుగోలు చేసింది. అతడు ఐపీఎల్‌కు ఎంపిక కావడం ఇదే తొలిసారి. ఇతడు దేశవాళీ క్రికెట్ లో ఢిల్లీ తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఇక తన కుమారుడు ఐపీఎల్‌కు ఎంపిక కావడం పట్ల పప్పు యాదవ ఆనందం వ్యక్తం చేశాడు.పప్పు యాదవ్ బీహార్‌లోని పూర్ణియా పార్లమెంట్

# బ్లాక్ ?కాఫీ 'గుండె'కు మంచిదేనా? - అధ్యయనాలు ఏం చెబుతున్నాయంటే!

## బ్లాక్ కాఫీతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు - మితంగా తీసుకోవాలంటున్న నిపుణులు!



ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాలలో బ్లాక్ కాఫీ ఒకటి. పాలు, చక్కెర లేకుండా తయారుచేసే ఈ పానీయం గుండె ఆరోగ్యానికి మంచిదా? కాదా? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. పరిమితంగా తీసుకుంటే ఇది మెటబాలిజం పెంచడానికి, ఆకలిని తగ్గించడానికి సహాయపడుతుందంటున్నారు నిపుణులు. కానీ, కొందరిలో దుష్ప్రభావాలు కూడా ఉండవచ్చని హెచ్చరిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం! గుండెపై తక్షణ ప్రభావాలు : కొంతమందిలో బ్లాక్ కాఫీలోని కెఫీన్ ఒక ఉత్తేజితంలా పనిచేసి, రక్తపోటు, హృదయ స్పందన రేటును తాత్కాలికంగా పెంచుతుందంటున్నారు నిపుణులు. రోజూ కాఫీ తాగని వారిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందని చెబుతున్నారు. కెఫిన్ తాగడం వల్ల నోరాడ్రినలిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ విడుదల అవుతుంది, ఇది కొంతమంది వ్యక్తులలో హృదయ స్పందన రేటు, రక్తపోటును పెంచుతుందని అధ్యయనం పేర్కొంది. చలికాలంలో "గుండెపోటు"కు కారణాలివే! - వైద్య నిపుణులు ఏం చెప్తున్నారంటే! దీర్ఘకాలిక ప్రభావాలు : బ్లాక్? కాఫీలో ఉండే పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు శరీరంలో వేడిని ఉత్పత్తి చేస శక్తి వినియోగాన్ని పెంచి బరువు తగ్గడానికి తోడ్పడతాయంటున్నారు నిపుణులు. గుండె ఆరోగ్యం : రోజుకు 2-3 కప్పుల బ్లాక్ కాఫీ తాగడం వల్ల దీర్ఘకాలంలో గుండె వైఫల్యం, స్ట్రోక్, కొరోనరీ ఆర్టరీ వ్యాధుల ముప్పు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావం : మితంగా తాగడం వల్ల రక్తపోటు, గుండె వైఫల్యం, గుండె లయ తప్పడం (ఏట్రియల్ ఫిబ్రిలేషన్)వంటి సమస్యలు తగ్గుతాయని అధ్యయనం పేర్కొంది. బ్లాక్? కాఫీలోని యాంటీ ఆక్సిడెంట్లు మంటను తగ్గించి, రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీకు అధిక రక్తపోటు లేకపోతే, రోజుకు 400 మిల్లీగ్రాములు కెఫీన్ తీసుకోవడం చాలా మంది పెద్దలకు సురక్షితమని అధ్యయనం పేర్కొంది. అబ్లాక్ కాఫీ వల్ల గుండె ఆరోగ్యంతో పాటు మెదడు చురుకుగా ఉంటుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ అనేవి బరువు నియంత్రణలో ఉంటుంది. రోజుకు కనీసం 80 మి.గ్రా నుంచి 100 మి.గ్రా బ్లాక్ కాఫీని తీసుకోవడం అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కానీ, పరిమితికి మించి తీసుకుంటే అనారోగ్య సమస్యలు వస్తాయి. - శ్రావ్య, డైటీషియన్ ప్రతికూల ప్రభావాలు : తీవ్రమైన అధిక రక్తపోటు (160/100 లేదా అంతకంటే ఎక్కువ) ఉన్నవారు.. రోజుకు రెండు లేదా అంతకంటే ఎక్కువ కప్పుల కాఫీ తాగడం వల్ల హృదయ సంబంధ వ్యాధుల వల్ల మరణించే ప్రమాదం రెట్టింపు కావచ్చని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ అధ్యయనం హెచ్చరిస్తోంది. వడకట్టని లేదా ఉడకబెట్టిన కాఫీలో 'డైటెర్పెనెస్' అనే పదార్థాలు ఉంటాయని, ఇవి చెడు కొలెస్ట్రాల్ పెంచుతాయంటున్నారు నిపుణులు. బ్లాక్ కాఫీని సురక్షితంగా తాగడం ఎలా? : ఆరోగ్యవంతులు రోజుకు 2 నుంచి 4 కప్పుల కాఫీ తాగడం సురక్షితమంటున్నారు నిపుణులు. కానీ, రక్తపోటు, గుండె సమస్యలు ఉన్నా లేదా గర్భవతి అయినా.. బ్లాక్ కాఫీ పరిమితి గురించి వైద్యుడిని సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు. సాధారణంగా ఆరోగ్యవంతులకు రోజుకు 400 మి.గ్రా కెఫీన్ గరిష్ట పరిమితిగా తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ క్రమంలో చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీని మితంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి, గుండెకు మేలు జరుగుతుందని పేర్కొంటున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# చలికాలంలో "గుండెపోటు"కు కారణాలివే! - వైద్య నిపుణులు ఏం చెప్తున్నారంటే!

## ఈ సీజన్?లో రోగనిరోధక శక్తి తక్కువ - ఎండకు తిరగడంతో పాటు ఏం చేయాలో తెలుసా?



వాతావరణంలో ఉష్ణోగ్రతలు తగ్గి, వెన్నులో వణుకు పుట్టించే చలితో పిల్లలు, వృద్ధులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. చిన్నారులకు ముక్కులో నుంచి రక్తం కారడం, చంటి పిల్లల్లో న్యుమోనియా, పెద్దల్లో ఆస్తమా పెరుగుతున్నాయి. గుండె సంబంధిత రుగ్మతలున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో రోజురోజుకూ పెరుగుతున్న చలి కారణంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు నిపుణులు. మరి, అవేటంటో ఇప్పుడు తెలుసుకుందాం! శీతాకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. శరీరానికి ఎండ సరిగ్గా తగలక విటమిన్ డి లోపం తలెత్తి, రోగనిరోధక శక్తి క్షీణించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా వివిధ రకాల అనారోగ్యాలు చుట్టుముడతాయని అంటున్నారు. మరి, ఈ సమస్యల్ని నివారించాలంటే ఈ కాలంలో లభించే కొన్ని ఆహారం, వ్యాయామాలతో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. జర్నీ చేస్తే వాంతులు, తల తిరుగుతోందా? - ఈ టిప్స్?తో చెక్ పెట్టొచ్చంటున్న నిపుణులు ఈ జాగ్రత్తలు తప్పనిసరి : చలి తీవ్రత పెరగడంతో అనేక లక్షణాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, జ్వరంతో బాధపడే వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఈ కాలంలో చిన్నారుల్లో తీవ్రమైన జ్వరాలు కనిపిస్తుంటాయని చెబుతున్నారు. ఊపిరితిత్తుల ఇన్?ఫెక్షన్లు ఎక్కువగా సోకుతుంటాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా న్యుమోనియా సోకకుండా జాగ్రత్తపడాలని తెలియజేస్తున్నారు. అలాగే, అనేక రకాల అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలూ పిల్లలపై దాడి చేస్తుంటాయని పేర్కొంటున్నారు. నెలలోపు వయసున్న పసిపిల్లల్లో 'హైపోథర్మియా' వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. అంటే శరీర ఉష్ణోగ్రత తగ్గిపోయి వారి శరీరం చల్లబడుతుందని పేర్కొంటున్నారు. ఇది చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. కాబట్టి పసిపిల్లల్ని వెచ్చగా ఉంచాలని సూచిస్తున్నారు. అలాగే, పొడి వాతావరణం వల్ల ముక్కు ఎండిపోయి లోపల నుంచి రక్తస్రావం జరుగుతుందని పేర్కొంటున్నారు. జలుబు తీవ్రంగా ఉండడం వల్ల ఎక్కువసార్లు ముక్కు చీదినా, లోపల తరచూ వేలు పెట్టినా రక్తం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. శీతల వాతావరణం గుండె సమస్యలున్న వారికి ప్రమాదకరం. రక్తనాళాలు సంకోచించడం వల్ల హైబీపీకి దారితీస్తుంది. తద్వారా గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. చల్లని వాతావరణం వల్ల రక్తం చిక్కుబడి క్లాట్స్ ఏర్పడే ప్రమాదం ఉంది. శ్వాసకోశ సంబంధిత సమస్యల వల్ల గుండెకు సరఫరా అయ్యే ప్రాణవాయువు శాతం తగ్గడంతో దాని పనితనం దెబ్బతింటుంది. చలిగా ఉందని చాలా మంది శారీరక శ్రమ లేదా వ్యాయామం తగ్గిస్తారు. దీనివల్ల గుండె సమస్యలు అధికమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలున్న వారు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలి. ఉదయం కాస్త ఎండ వచ్చాక వ్యాయామం కొనసాగించాలి. జన సమూహంలోకి వెళ్లినపుడు మాస్కులు ధరించాలి. కొవ్వు పదార్థాలను తినకూడదు. చక్కెర ఎక్కువ కలిగిన ఆహారాన్ని నిషేధించాలి. ఏదైనా ఇబ్బంది కలిగితే వైద్యులను వెంటనే సంప్రదించాలి. - డాక్టర్ అజయ్, గుండె వైద్యుడు, కిమ్స్ ఆసుపత్రి, హైదరాబాద్ ఆహారం, వ్యాయామం : ఈ సీజన్?లో వ్యాధుల బారిన పడకుండా నిపుణుల సూచనలు అనారోగ్యకరమైన చిరుతిళ్ల జోలికి వెళ్లకుండా వేడి ఆహారాన్ని, ముఖ్యంగా ఆకుకూరలను భోజనంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. నూనెలు ఎక్కువగా ఉండే వేపుళ్లు, పిండి వంటలను కట్టిడి చేయాలని పేర్కొంటున్నారు. వేడివేడి సూప్?లను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కాలంలో దాహం లేదని పిల్లలు మంచి నీళ్లు ఎక్కువగా తాగరు. దీనివల్ల చర్మం, పెదవులు పొడిబారి రక్తస్రావం జరుగుతుందని తెలియజేస్తున్నారు. కాబట్టి దాహంగా అనిపించకున్నా నీళ్లు తాగుతూ ఉండాలని సూచిస్తున్నారు. రోజుకు కనీసం రెండు, మూడు సార్లు చర్మానికిమాయిశ్చరైజర్లురాసి పొడిబారకుండాచూసుకోవాలంటున్నారు. చలి ఎక్కువగా ఉంటే వ్యాయామం ఇంటి లోపల చేయొచ్చని చెబుతున్నారు. కాస్త ఎండ వచ్చాక నడక, ఇతర శారీరక శ్రమ కలిగించే ఎక్సర్?సైజ్?లు తప్పనిసరంటున్నారు. ఉన్ని దుస్తులతో చలి తగలకుండా వెచ్చగా ఉండడం అందరికీ మేలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# చల్లని వేళ నోరూరించే "మిరియాల రసం" - ఘాటుగా

## గొంతులోకి దిగుతుంటే ఈ కిక్కే వేరబ్బా!





ఉడుపి స్టైల్?లో టేస్టీ అండ్ స్పైసీ 'మిరియాల చారు' - వేడి వేడి అన్నంలోకి అద్దిరిపోతుంది! చల్లని క్లైమేట్?లో వేడి వేడి అన్నంలోకి రసం, చారు, సాంబార్ వంటివి తినడానికి ఎక్కువ మంది ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. అలాగే, ఈ వింటర్ సీజన్?లో చాలా మందిని జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి సమస్యలు ఇబ్బందిపెడుతుంటాయి. దాంతో నోటికి ఏమి తిన్నా అంత రుచికరంగా అనిపించవు. దీంతో ఏదో ఒక రసం చేసుకోవాలని అనుకుంటారు. అయితే అలాంటి వారందరి కోసం ఒక అద్దిరిపోయే రెసిపీ వెయిట్ చేస్తోంది. అదే, ఘాటు ఘాటుగా ఘుమాయించే ఉడుపి స్టైల్ "మిరియాల రసం". ఇది చాలా రుచికరంగా ఉండి తిన్నాకొద్దీ తినాలనిపిస్తుంది. అలాగే, దీని తయారీకి టమాటాలు, ఉల్లి, వెల్లుల్లి, పచ్చిమిర్చి వంటివి కూడా అవసరం లేదు. చాలా తక్కువ పదార్థాలతో అప్పటికప్పుడు ?ఈజీగా రెడీ చేసుకోవచ్చు. మరి, ఈ టేస్టీ అండ్ హెల్దీ రసం రెసిపీని ఎలా చేసుకోవాలో ఇప్పుడు చూద్దాం.

### కావాల్సిన పదార్థాలు :

మిరియాలు - ఒక టేబుల్?స్పూన్ నెయ్యి - అర టేబుల్?స్పూన్ ధనియాలు - ఒక టేబుల్?స్పూన్ ఎండుకొబ్బరి ముక్కలు/తురుము - రెండు టేబుల్?స్పూన్లు పొట్టు మినప్పప్పు - ఒకటిన్నర టేబుల్?స్పూన్లు జీలకర్ర - అర టీస్పూన్ చింతపండు - ఉసిరికాయంత బెల్లం తురుము - ఒక టేబుల్?స్పూన్లు

పసుపు - అర టీస్పూన్ రాళ్ల ఉప్పు - రుచికి తగినంత తాలింపు కోసం : నెయ్యి - అర టేబుల్?స్పూన్ ఆవాలు - అర టీస్పూన్ కరివేపాకు - కొద్దిగా ఇంగువ - చిటికెడు రాజస్థానీ స్టైల్?లో కరకరలాడే "మిర్చీ బజ్జీలు" - ఆలూ స్టఫింగ్?తో అదుర్స్ అనిపిస్తాయి! ఈ స్పైసీ అండ్ టేస్టీ రసం రెసిపీ కోసం ముందుగా ఒక గిన్నె?లో చింతపండును తీసుకుని శుభ్రంగా కడగాలి. తర్వాత అందులో తగినన్ని నీళ్లు పోసి నానబెట్టుకోవాలి.చింతపండు నానేలోపు రసంలోకి కావాల్సిన పరిమాణంలో ఎండుకొబ్బరి ముక్కలు/తురుమును సిద్ధం చేసుకుని పెట్టుకోవాలి.ఇప్పుడు స్టవ్ మీద కడాయి పెట్టి నెయ్యి వేసుకోవాలి. అది కరిగి కాస్త వేడయ్యాక మిరియాలను వేసి వేయించుకోవాలి.మిరియాలు చిట్లుతున్నప్పుడు పొట్టు మినప్పప్పు, ధనియాలు వేసి సన్నని సెగ మీద లో ఫ్లేమ్?లో కాసేపు ఫ్రై చేసుకోవాలి.అవి వేగిన తర్వాత జీలకర్ర వేసి చిట్లనివ్వాలి. అవన్నీ వేగి మంచి సువాసన వస్తున్నప్పుడు చివర్లో రెడీ చేసి పెట్టుకున్న ఎండుకొబ్బరి ముక్కలు/తురుము వేసుకొని కాస్త ఎర్రగా మారే వరకు వేయించుకుని స్టవ్ ఆఫ్ చేసుకోవాలి అనంతరం మిక్సీ జార్ తీసుకుని అందులో వేయించిన మిరియాల మిశ్రమం, కాస్త వాటర్ వేసుకుని కొంచెం బరకగా, పేస్ట్?లా గ్రైండ్ చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు నానబెట్టుకున్న చింతపండును తీసుకుని చేతితో గట్టిగా పిండుతూ చిక్కని రసాన్ని తీసుకుని పక్కన పెట్టుకోవాలి. నెక్స్ట్ రసం తయారీకి స్టవ్ మీద మిరియాలు వేయించుకున్న కడాయినే పెట్టి అందులో ముందుగా తీసిపెట్టుకున్న చింతపండు రసం పోసుకోవాలి. తర్వాత పసుపు, లీటర్ నీళ్లు, రుచికి తగినంత ఉప్పు వేసుకుని కలిపి హై ఫ్లేమ్? మీద మధ్యమధ్యలో కలుపుతూ ఒక పొంగు వచ్చేంత వరకు మరిగించుకోవాలి. ఆవిధంగా మరిగించుకున్నాక అందులో బెల్లం తురుము, గ్రైండ్ చేసి పెట్టుకున్న మిరియాల పేస్ట్?ను యాడ్ చేసుకుని ఒకసారి బాగా కలుపుకోవాలి. అనంతరం హై ఫ్లేమ్ మీద మరో 3 నుంచి 4 నిమిషాల పాటు బాగా మరగనివ్వాలి. అనంతరం స్టవ్?ను లో ఫ్లేమ్?కి టర్న్? చేసి కాసేపు అలా వదిలేయాలి. ఆలోపు స్టవ్ మరో బర్నర్ మీద తాలింపును రెడీ చేసుకోవాలి. ఇందుకోసం చిన్న కడాయి పెట్టుకుని నెయ్యి వేసుకోవాలి. అది కరిగి కాస్త వేడయ్యాక ఆవాలు వేసి చిట్లనివ్వాలి. ఆ తర్వాత కరివేపాకు, ఇంగువ వేసి కలిపి పోపును చక్కగా వేయించుకోవాలి.తాలింపు మంచిగా వేగిందనుకున్నాక స్టవ్ ఆఫ్ చేసుకుని దాన్ని మరో బర్నర్?పై సన్నని సెగ మీద మరుగుతున్న రసంలో వేసి ఒకసారి అంతా బాగా కలిసేలా మిక్స్ చేసుకోవాలి. ఆపై ఆ మిశ్రమాన్ని ఒక నిమిషం సేపు మరిగించుకుని దింపేసుకుంటే చాలు. అంతే, స్పైసీ స్పీసీగా నోరూరించే కమ్మని "ఉడుపి స్టైల్ మిరియాల రసం" సింపుల్?గా ఇంట్లోనే రెడీ అవుతుంది! మరి, నచ్చితే మీరూ ఓసారి ఈ సీజన్?లో ఇలా మిరియాల రసం చేసుకుని చూడండి. రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది! ఒకవేళ మీరు ఈ రసాన్ని ఎక్కువ మొత్తంలో చేసుకోవాలనుకుంటే ఇంగ్రీడియంట్స్?ను అందుకు అనుగుణంగా పెంచి తీసుకుంటే సరిపోతుంది.

